# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

శనివారం 02, మే 2026 | 16 పేజీలు





2వ పేజీలో...

# ఎరుపెక్కిన ఖమ్మం

**ఘనంగా మేడే ఉత్సవాలు**

**రెపరెప లాడిన ఎర్రజెండా**

**భారీ ర్యాలీలు నిర్వహించిన కార్మికులు**

**140 మే డే ఉత్సవాలలో పాల్గొన్న పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, కార్మిక సంఘాల**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎరుపెక్కింది...వాడవాడలా ఎర్రజెండా రెపరెపలాడాయి. శుక్రవారం యావత్ కార్మిక లోకం పండుగ చేసుకుంది. ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన 140 వ మేడే ఉత్సవాలను అవిభక్త ఖమ్మం జిల్లాలో అన్ని రంగాల కార్మికులు సంబరాల మధ్యఘనంగా జరుపుకున్నారు. సంగటిత, అసంఘటిత



16వ పేజీలో...

# మే 4 నుంచి వ్యవసాయ ప్రత్యేక కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు


































# ఎరుపెక్కిన ఖమ్మం..

## మొదటి పేజీ తరువాయి..

రంగ కార్మికులు ఎర్రజెండాలను ఎగురవేసి మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, పట్టణాలలో, అన్ని వాడాలలో కార్మికులు ఎర్రజెండాలని ఎగురవేసి ప్రపంచ కార్మిక దినోత్సవ ఔన్నత్యాన్ని చాటి చెప్పారు. చికాగో నగరంలో 18 గంటల పని దినాలకు వ్యతిరేకంగా జరిగిన వీరోచిత కార్మిక ఉద్యమాన్ని నెమరు వేసుకున్నారు. అప్పట్లో కార్మిక వర్గం చేసిన పోరాటాల ఫలితంగానే, త్యాగాల మూలంగా మేడే దినోత్సవం ఏర్పడదని పలువురు కార్మిక సంఘాల నాయకులు, వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. మే డే సందర్భంగా కార్మికులు ఖమ్మం, కొత్తగూడెం తదితర పట్టణాలలో భారీ ర్యాలీలను నిర్వహించారు, ఖమ్మం నగరంలో సిపిఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జాతీయ నాయకులు కే నారాయణ మేడే ఉత్సవాలలో పాల్గొని ఎర్రజెండాను ఎగరవేశారు. అనంతరం సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన సభలో ఆయన ప్రసంగించారు. ఆ తర్వాత నగరంలో ఆ పార్టీ అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. టిఆర్ఎస్ ఆధ్వర్యంలో




ఖమ్మం లో నిర్వహించిన మేడే ఉత్సవాలలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని జండా ఎగరవేశారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కార్మికులకు అందించిన పథకాల గురించి వివరించారు అదేవిధంగా మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు జిల్లాలోని పలు ప్రాంతాలలో పర్యటించి మేడే ఉత్సవాలలో పాల్గొన్నారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అనుబంద కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం లో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జెండాను మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మిక చట్టాలను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసివేసే విధానాలను వివరించారు. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్మిక కర్షక శ్రామిక వర్గాన్ని సంఘటితం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన ఎర్రజెండాలను ఆయన ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో పలుచోట్ల ర్యాలీలు నిర్వహించారు. దీపక్ చౌదరి ఆధ్వర్యంలో ఖమ్మంలో పలుచోట్ల మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. అదేవిధంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వివిధ కార్మిక సంఘాలు వాటి అనుబంధ యూనియన్ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మేడే ఉత్సవాలను నిర్వహించారు. కార్మికులు ఏర్పాటుచేసిన జెండాలను ఆయా సంఘాల నాయకులు ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచుకొని సంబరాలు జరిపారు. ఆయా కార్యక్రమాలలో సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్..**

**మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి**

**మద్దతు ధరతో 2-3 రోజుల్లో కొనుగోలు పూర్తి**

**మద్దులపల్లి, నాగులవంచ, మధిర మార్కెట్ యార్డులలో కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

మొక్కజొన్న కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ రైతులకు భరోసా కల్పించారు. జిల్లా కలెక్టర దివాకర టీఎస్ పాలేరు నియోజక వర్గం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మధిర నియోజకవర్గం లోని చింతకాని మండలం నాగులవంచ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, అలాగే మధిర వ్యవసాయ మార్కెట్ యార్డు లోని కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు మొక్కజొన్న రావడం జరుగుతుందని తెలిపారు. అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో ప్రైవేట్ మార్కెట్‌లో ధరలు పడిపోవడంతో రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు వస్తున్నారని, దీంతో ఒక్కసారిగా కొనుగోలు కేంద్రాలపై ఒత్తిడి



పెరిగిందన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు తక్షణం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రవాణా, హమాలీ సంబంధిత సమస్యలు ఎలాంటి పరిస్థితుల్లోనూ తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని, నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లోకి వచ్చే నాణ్యమైన మొక్కజొన్నను మద్దతు ధరతో 2-3 రోజుల్లో కొనుగోలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా అకాల వర్షపాతం వలన మొక్కజొన్న ఆలస్యం చేయకుండా ఎప్పటికప్పు డు తూకం చేసి సురక్షితంగా నిల్వ చేయాలని తెలిపారు. పంట దిగుబడి అధికంగా ఉన్న ఈ సమయంలో రైతులకు అన్ని విధాలుగా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు. మొక్కజొన్న నిల్వపై అన్ని మార్కెట్ యార్డుల్లో సమాంతరంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. అకాల వర్షాలకు ముందస్తు చర్యల్లో భాగంగా గన్నీబ్యాగులు, టార్పాలిన్ కవర్ లు అందుబాటులో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అలీమ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ సెక్రటరీ పీ.వీరాంజనేయులు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, ఎదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పి.అనిత, మధిర మార్కెట్ కమిటి చైర్మెన్ బండారు నరసింహారావు, ఆర్డీఓ శ్రీనివాస్, మధిర తహసీల్దారు రాంబాబు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ వినయేందర్ రెడ్డి, చింతకాని తహసీల్దారు పి.బాబ్జీ ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను పోషించలేనివారు ప్రభుత్వ ఊయలలో వేయాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



పిల్లలను పెంచి పోషించలేని వారు, వద్దనుకునేవారు చెత్తకుప్పల్లో, చెట్ల పొదల్లో వేయకూడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఊయలలో వేయాలని తద్వారా చిన్నారులను చట్టబద్ధంగా ఇతరులకు దత్తత ఇస్తామని జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ అన్నారు. శుక్రవారం జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో 'ఊయల' జిల్లా కలెక్టరేట్‌లో దత్తత సహాయ కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు హెల్ప్‌డెస్క్ ద్వారా దత్తతకు సంబందించిన పూర్తి సమాచారం, అవసరమైన పత్రాలను అందుబాటులో ఉంచి దత్తత సహాయ కేంద్రం ఉపయోగపడుతుందన్నారు. వాత్సల్యపోర్టల్ ద్వారా పిల్లల అడాప్షన్ ప్రక్రియను ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలన్నారు. అక్రమంగా దత్తత తీసుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయన్నారు. అనంతరం దత్తత పోస్టర్లను ఆవిష్కరించారు. చైల్డ్ సేఫ్టీ వారోత్సవాల్లో భాగంగా 42ప్రశ్నలతో కూడిన వివరాలు సేకరించి ఏడుగురి పిల్లలకు వివిధ అంశాలలో స్క్రీనింగ్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్, జిల్లా ఇంచార్జ్ సంక్షేమ అధికారి శిరీష, చైల్డ్ వెల్ఫేర్ చైర్‌పర్సన్ నాగవాణి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్.ఎంఓ జగదీష్, రాజ్యలక్ష్మి, కమలాకర్, నరేష్, వీరన్న, వెంకటేష్, రమేష్, వెంకన్న, సరోజ, ఆమని, కళ్యాణి, అనిల్, సాయి, ఉపేందర్‌లు పాల్గొన్నారు.

# కార్మికుల సేవలు మరువలేనివి

మహబూబాబాద్ టౌన్, మే1, ప్రభాతవార్త:



ప్రపంచ 149వ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మున్సిపల్ కార్మికులను 19వ వార్డు కౌన్సిలర్ చిదిరాల అరుణజ్ఞానేశ్వర్ తన స్వగృహంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులను గౌరవించడం మన బాధ్యత అని, పట్టణ ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా నిత్యం చెత్తను తొలగిస్తూ శానిటేషన్ చేస్తూ పట్టణ అభివృద్ధికి అండగా ఉంటున్న కార్మికుల సేవలు మరువలేనివని కొనియాడారు. కార్మికులు బాగుంటేనే మనం బాగుంటామని వారిని ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వార్డు కౌన్సిలర్ మున్సిపల్ కార్మికులను ఘనంగా సన్మానించి సొంత ఖర్చులతో దుస్తులు పంపిణీ చేయడాన్ని పట్టణ ప్రజలు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.

# భీమాతో కార్మికులకు ధీమా

**-కార్మిక గుర్తింపు కార్డు అందజేస్తున్న జడ్జి**

మహబూబాబాద్ టౌన్, మే1, ప్రభాతవార్త:



ప్రపంచ కార్మికదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగాణంలో భవననిర్మాణ కార్మికులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహ్మద్ అబ్దుల్ రఫి గుర్తింపుకార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి కార్మికుడు కార్మికశాఖ ఆధ్వర్యంలో భీమా చేయించుకొని ధీమాగా జీవించాలన్నారు. కార్మికులకు ఐదు సంవత్సరాలకు గాను 110 రూపాయలతో భీమా పొందవచ్చన్నారు. దేశాభివృద్ధిలో కార్మికుల పాత్ర వెలకట్టలేనిదని, కార్మికులు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి షాలిని షాకెల్లి మాట్లాడుతూ కార్మికరంగ గుర్తింపు కార్డుల ద్వారా కార్మికులకు ప్రమాదభీమా, ఆరోగ్య సహాయం, పిల్లల చదువుల కోసం ఆర్థికసహాయం వంటి ప్రయోజనాలు అందుతాయని పెర్కొన్నారు. కార్మికులకు అవగాహన కల్పించిన పారా లీగల్ వాలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిడాల సత్యనారాయణ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్‌కృష్ణ, పారా లీగల్ వాలంటీర్‌లు, కార్మికులు పాల్గొన్నారు.

# ఐక్య పోరాటాలతో కార్మిక హక్కులు సాధించుకుందాం..

**సిపిఎం కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు..**

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు..**

*కొణిజర్ల మే 01 ప్రభాత వార్త :*

స్వాతంత్రం వచ్చిన నాటినుండి నేటి వరకు కార్మిక కర్షకుల హక్కుల కోసం,రాజ్యాంగ శాసనం ద్వారా ప్రత్యేక చట్టాలు వచ్చినా.. వాటిని ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పటిష్టంగా అమలు చేయాల్సిన బాధ్యత ఉన్నా..విస్మరించి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని సిపిఎం పార్టీ కొనిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు ఆరోపించారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను పురస్కరించుకొని.. శుక్రవారం నాడు కొనిజర్ల మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల,గ్రామ శాఖల నాయకులు సమన్వయంతో గ్రామ గ్రామాన మేడే సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో భాగంగా ప్రపంచ కార్మికులారా ఏకంకండి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో భాగంగా సిపిఎం పార్టీ కొనిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు మాట్లాడుతూ.. ప్రజలులు ప్రపంచ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి.. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రభుత్వాలు కార్మికుల ఐక్యత కొరకు కట్టుబడి పనిచేస్తూ ఉన్నామని చెబుతూనే.. అట్టి కార్మికుల హక్కులు కాలరాస్తూ నిరంతరం కష్టజీవుల శ్రమను దోపిడీ చేస్తూ.. విగాతం కల్పిస్తున్నారనడానికి..నేడు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలే నిదర్శనమని, శ్రమజీవుల కష్టానికి తగ్గ గిట్టుబాటు కూలీ వేతనం ఇవ్వకుండా, కష్టజీవులు పండించిన పంటను కొనేదిక్కు లేకుండా, అడ్డగోలు నిబంధనలు పెట్టి ప్రభుత్వాలు రైతులను పీడిడిస్తూ..దాగా చేస్తూ తీవ్ర సంక్షోభాన్ని సృష్టిస్తున్నారని, మరో ప్రక్క దేశంలో మతోన్మాదం, ప్రపంచంలో సామ్రాజ్యవాదం పేరుతో యుద్ధాలు చేస్తూ అమాయక సైనికులు,ప్రజలను,పీడిస్తూ,చంపుతున్నారని, ఇట్టి చర్యలు కార్మికులు, ప్రజలు,ఉద్యోగుల హక్కులకు సమాధి చేయండమేనని విమర్శిస్తూ.. కార్మిక, కర్షకుల హక్కులు కాపాడుకోవాలంటే ప్రపంచ కార్మిక లోకమంతా ఏకమై ప్రజా పోరాటాలకు సిద్ధమై సాధించుకోవాలని, అట్టి కార్మిక హక్కుల సాధనలో ముందుండి పోరాటాలు చేసిన ఘనత కమ్యూనిస్టులదేనని.. అందుకు కేరళలో కమ్యూనిస్టు మోడల్ పాలనే నిదర్శనమని, కార్మిక,కర్షకుల పక్షాన నిలబడి వారి కష్టానికి తగిన వేతనం ఇస్తూ, రైతుపంటలకు దేశంలోనే అత్యధిక మద్దతు ధర కల్పించ డంతోపాటు.. అత్యల్ప పేదరిక నిర్మూలన రాష్ట్రంగా నిలిపిందని గుర్తు చేశారు.. ప్రపంచ కార్మికులంతా ఏకమై, ఐక్య ప్రజా పోరాటాలు చేయడం ద్వారానే నియంతృత్వ ప్రభుత్వాల మెడలు వంచి కార్మికుల హక్కులు సాధించుకోవచ్చని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సిపిఎం పార్టీ శాఖ సభ్యులు,నాయకులు, ప్రజలు శ్రామికులు పాల్గొన్నారు.



## ప్రతిభావంతుడుకి పెద్దలచే సన్మానం ..!!

**క్యాంపు కార్యాలయంలో మహేష్ ని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ...**

*తిరుమలాయపాలెం, ఏప్రిల్ 01(ప్రభాత వార్త)*

ప్రతిభకు పేదరికం అడ్డుకాదని నిరూపించాడు వీరబోయిన మహేష్ ..! కళాశాల సెలవు దినాల్లో తండ్రికి తోడుంటునే ఇటీవల వెలువడిన పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాడు. వివరాలు ఇలా ఉన్నాయి. తిరుమలయపాలెం మండలం కాకరవాయి గ్రామానికి చెందిన వీరబోయిన మహేష్, తండ్రి లింగయ్య నిరుపేద గొర్రెల కాపరి ..! మహేష్ పాఠశాల



సెలవ్ దినాల్లో తండ్రికి సహాయ పడుతుంటాడు. ఐనా తను చదువుపై పట్టు వీడని విక్రమార్కుడిలా విజయం సాధించాడు. ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 470 మార్కులకుగాను 458 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. ఈ సందర్భంగా,నిన్న గురువారం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మహేష్ ని ఖమ్మం క్యాంప్ కార్యాలయానికి పిలిచి శాలువాతో సత్కరించారు. చదువుపై దృష్టి పెట్టి ఇంకా ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థానాలకు చేరాలని, భవిష్యత్తులో చదువుకు అవసరమైన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి తండ్రి లింగయ్య కందాళ ఉపేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజారం మాజీ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యలతో రైతు ఆత్మహత్య

*ముదిగొండ ప్రభాతవార్త.*

ముదిగొండ మండలం వి.వి. కిస్టాపురం గ్రామానికి చెందిన ముప్పరపు రంగారావు (37) అనే వ్యక్తి ఆరోగ్య సమస్యలను తట్టుకోలేక జీవితం పట్ల విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడిన విషాద సంఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రంగారావు తన వ్యవసాయ పొలంలో ఉన్న వేప చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుని బావ మందడపు గోపాలరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తూ విచారణ చేపట్టారు .

## తనికెళ్లలో ఘనంగా మేడే వేడుకలు..

**సంబరాలకదం తొక్కిన భవన కార్మికులు..**

*కొణిజర్ల మే 01ప్రభాత వార్త :*

ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకొని.. శుక్రవారం నాడు కొనిజర్ల మండల పరిధిలో తనికెళ్ళ గ్రామంలో భవన కార్మికుల ఆధ్వర్యంలో



మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ కదం తొక్కారు.కార్మిక హక్కుల కల్పనకు ప్రభుత్వాలు చిత్తశుద్ధితో కృషి చేసి కార్మికుల పక్షాన నిలబడాలని భవన కార్మికులు తాపీ మేస్త్రీలు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తాపీ మేస్త్రి లు చందా శ్రీను, పెద్ద బోయిన నాగయ్య, లేడీబోయిన సైదులు, డేరంగుల సీతయ్య, గుగులోతు కృష్ణ, బానోతు తిరపయ్య, పెద్ద బోయిన దర్గయ్య, పొదిల కొండలు, పుప్పాల రామకృష్ణ,తదితరులు పాల్గొన్నారు..

## కామేపల్లి లో వడదెబ్బతో ఒకరు మృతి

*కామేపల్లి, మే 1 ప్రభాతవార్త:*

వడదెబ్బ బారిన పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన కామేపల్లి లో శుక్రవారం చోటుచేసుకుంది.అందుకు సంబంధించిన వివరములు బాధిత కుటుంబీకులు,గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.స్థానిక గొల్ల బజార్ కు చెందిన నిరుపేద దాసరి భూషయ్య (70) మొక్కజొన్నల కాపలాకు కూలికి వెళ్లివడదెబ్బ బారిన పడి మృతి చెందాడు.మృతి చెందిన భూషయ్య కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని మాజీ సర్పంచ్ అజ్మీర హరినాయక్, గ్రామ పెద్దలు అజ్మీర రాజు నాయక్, బండి నర సింహారావు, వార్డు సభ్యులు బండి విజయ, ముత్తిబోయిన రామ్మూర్తి, అమిరి బోయిన తిరపయ్య, మూర్తయ్య, ముత్తిబోయిన శ్యామ్, కేశగాని లఘుపతి కోరారు.తొలుత వారు మృతుని కుటుంబ సభ్యు లను పరామర్శించారు.కూలీ పనికి వెళ్లి కూలీ ప్రదేశంలో వడదెబ్బ కు గురై భూషయ్య మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.






## ముజ్జుగూడెం గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైన మొక్కజొన్న పంట

**ప్రమాదవశాత్తు రెండున్నర ఎకరాల మొక్కజొన్న పంట అగ్నికి ఆహుతి**

**రూ.2 లక్షల విలువైన పంట దగ్ధం**

**విలపిస్తున్న కౌలు రైతు మాదాసు పెద్ద గోవిందు**

*నేలకొండపల్లి మే1 ప్రభాతవార్త:*

ముజ్జుగూడెం గ్రామానికి చెందిన కౌలు రైతు మాదాసు పెద్ద గోవిందు



కౌలు సేద్యం చేస్తున్న రెండున్నర ఎకరాల మొక్కజొన్న పంట శుక్రవారం ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది. ఈ అగ్ని ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగిందా, లేక ఎవరైనా వ్యక్తుల ప్రమేయం ఉందా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దీని వలన కౌలు రైతు మాదాసు పెద్ద గోవిందుకు రూ.2 లక్షల విలువైన పంట నష్టం జరిగింది. ఈ సంఘటనతో కౌలు రైతు మాదాసు పెద్ద గోవిందు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## హక్కుల సాధన కోసం కార్మికులు చేసిన వీరోచిత పోరాటానికి మేడే ప్రతీక

*కామేపల్లి, మే 1 ప్రభాతవార్త:*

హక్కుల సాధన కోసం కార్మికులు చేసిన వీరోచిత పోరాటానికి ప్రతీక మేడే అని సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా సంఘం నాయకురాలు ఏపూరి లతా దేవి అన్నారు.కామేపల్లి, తాళ్లగూడెం, ఊట్కూరు, కొత్త లింగాలలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పతాకాన్ని ఆవిష్కరించి మే డే విశిష్టతను కార్మికులకు, పార్టీ శ్రేణులకు వివరించారు.అనం తరం వారు మాట్లాడారు.8 గంటల పని దినాల కోసం కార్మికులు చేసిన పోరాటాలు చారిత్రాత్మకమన్నారు.ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలే ప్రజలకు అన్యాయం చేస్తు న్నాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను పూర్తిగా కాల రాసిందని విమర్శించారు.కార్మికుల సమస్యలను పరిష్కరించి పాలక ప్రభుత్వాలు చిత్తశుద్ధిని చాటుకోవాలని కోరారు.ఘనంగా నిర్వహిం చిన ఈ వేడుకల్లో సిపిఐ మండల నాయకులు పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు, బండి శ్రీను, అమిరిబోయిన తిరపయ్య, పుచ్చకాయల వెంకటకృష్ణ, ఎర్రబోయిన నాగేశ్వరరావు, ఎర్రబోయిన వెంకటరామ య్య, వేముల సైదులు, వంకాయలపాటి ప్రసాద్, కంకటి పుల్లయ్య, నరాటి చంద్ర మోహన్, పండగ కళ్యాణ్, కంకటి సాయి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు:సిపిఎం, సిఐటియు, ఎన్ డి, మాస్ లైన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు : అదే విధంగా కామేపల్లి మండల పరిధి లోని గ్రామాల్లో సిపిఎం, సిఐటియు, ఎన్ డి, మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో ప్రపం చ కార్మిక దినోత్సవం అయిన మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పతాకాలను ఆవిష్కరించారు.మే డే గొప్పతనాన్ని, కార్మికుల పోరాట పటిమ, త్యాగాలను చాటిచెప్పారు.ఈ వేడుకల్లో ఆయా పార్టీల జిల్లా, మండల నాయకులు కోలా లక్ష్మీ మ్మనారాయణ, దుగ్గి కృష్ణ, బాదావత్ శ్రీను, ఎన్ వి రాకేష్, ఏనూటి శ్రీను, ఏర్పుల శాంతయ్య పాల్గొన్నారు.



# సంస్కృతి, సంప్రదాయల మేళవింపు శాస్త్రీయ నృత్యం

## భరతనాట్యం ఉచిత శిక్షణ శిబిరం ప్రారంభం



భద్రాచలం ప్రభాతవార్త:

సంస్కృతి, సంప్రదాయల మేళవింపు శాస్త్రీయ నృత్యం అని, పిల్లలు విదేశీ మోజులో పడకుండా భరతనాట్యం, కూచిపూడి లాంటి శాస్త్రీయ నృత్యం నేర్చుకోవాలని ప్రముఖ సంఘ సేవకులు పాకాల దుర్గా ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు కమల రాజశేఖర్, రోటరీ క్లబ్ అధ్యక్షురాలు వరలక్ష్మి ్మ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అయ్యప్ప దేవాలయంలో లయన్స్, రోటరీ, వాసవి క్లబ్స్, ఐ ఎం ఏ ప్రముఖ సంఘ సేవకులు దుర్గా ప్రసాద్, భద్రాద్రి కా మహారాజ్, శ్రీ నృసింహా సేవా వాహిని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భరత నాట్యం, కూచిపూడి ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని వారు ప్రారంభించారు. శ్రీరామ నృత్యాలయం గురువుణి భాగ్యశ్రీ సాయి శిక్షణ ఇవ్వగా 80 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. 40 రోజులు సాగే ఈ శిక్షణను వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.




# దుమ్ముగూడెంలో ఘనంగా మేడే వేడుకలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండలంలోని వివిధ పార్టీల ఆధ్వర్యంలో మేడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు సిపిఎం సిపిఐ కాంగ్రెస్ ప్రజాపంద పార్టీల ఆధ్వర్యంలో కార్మికులు మే డే వేడుకలను నిర్వహించారు పలు గ్రామాల్లో జెండా ఆవిష్కరణలు చేసి మేడే ప్రాముఖ్యతను నాయకులు వివరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు యలమంచి రవికుమార్ మర్మం చంద్రయ్య కారం పుల్లయ్య యలమంచి వంశి సిపిఐ నాయకులు రావులపల్లి రవికుమార్ బొల్లోజు వేణు రామచంద్రరావు సర్పంచ్ లు శైలజ పాయం వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలక వెంకటరమణారెడ్డి అప్పలరెడ్డి లంక శ్రీనివాసరావు గడ్డం బాలాజీ ప్రజాపంద నాయకులు సాయన్న వీరభద్రం పలువురు భవన నిర్మాణ కార్మికులు అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




# కేసీఆర్ ని మళ్ళీ ముఖ్యమంత్రిని చేయడానికి తెలంగాణ ప్రజలు సిద్ధం

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** కాంగ్రెస్ అబద్దాల పాలనపై విసిగిపోయిన తెలంగాణా రాష్ట్ర ప్రజలు రేవంత్ రెడ్డి పాలన అంతం కావాలని మళ్ళీ కేసీఆర్ ని ముఖ్యమంత్రి గా చూడాలనే ఆశతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఉన్నారని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు శుక్రవారం లక్ష్మీనగరం గ్రామంలో జరిగిన దుమ్ముగూడెం, చర్ల, భద్రాచలం మండలాల బి ఆర్ ఎస్ పార్టీ జనరల్ బాడీ సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు రాష్ట్రం లో అరాచక పాలన నడుస్తోందని భూ దందాలతో అక్రమ మైనింగ్ తో ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని పేదల ఇళ్ళు కూల్చి రాక్షస ఆనందం పొందుతున్నారని వారు విమర్శించారు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయలేక తెలంగాణా రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై నిందలు వేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పాలనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారిని చైతన్యం పరచి గెలుపు దిశగా సిద్ధం చేయాలని పిలుపు నిచ్చారుఈ సమావేశంలో వారితో పాటు డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానె రామకృష్ణ సాగివాసురాజు మాజీ ఎం పి పి రేసు.లక్ష్మీ ్మ ప్రబోధ కుమార్ దుమ్ముగూడెం చర్ల భద్రాచలం మండలాల కన్వీనర్, కో కన్వీనర్ లు కణితి.రాముడు ఎం డి జానీ పాషా దొడ్డి.తాతారావు ఐనవోలు పవన్ కుమార్ అకోజు సునీల్ రేపాక.పూర్ణ చంద్రరావు, అపకా.వీర్రాజు,రావులపల్లి.పృధ్వీ,లంక.శివ, జోగా.బుజ్జి,లీగల్ అడ్వైసర్ కొత్త.మల్లేశ్వర రావు, వాగి.కృష్ణ,తునికి.కామేష్,సర్పంచ్ లు వాగి. ఖాదర్ బాబు,మడకం. జోగయ్య, గుండి.రవి తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ సారపాకలో 37వ రోజు దీక్షకు బీఆర్ఎస్ సంఘీభావం

### కాంట్రాక్ట్ కార్మికుల న్యాయ డిమాండ్లకు పూర్తి మద్దతు

### మే డే స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం పోరాటం కొనసాగాలి



సారపాక, ప్రభాతవార్త:

ఐటీసీ సారపాకలో కాంట్రాక్ట్ కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష 37వ రోజుకు చేరిన సందర్భంగా, ప్రపంచ కార్మికుల దినోత్సవం నాడు బీఆర్ఎస్ పార్టీ నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ పినపాక ఎమ్మెల్యే రేగ కాంతారావు, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డి, నాగినేనిప్రోలు సర్పంచ్ సరోజ, బీఆర్ఎస్ మండల నాయకులు దీక్షా శిబిరానికి చేరుకుని కార్మికులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ, "మే డే రోజు కార్మికుల పోరాట చరిత్రను గుర్తు చేసే రోజు మాత్రమే కాదు, వారి కష్టానికి గౌరవం చెల్లించే రోజు. ఈరోజు కూడా కాంట్రాక్ట్ కార్మికులు తమ హక్కుల కోసం రోడ్లపైకి రావాల్సిన పరిస్థితి ఉండటం బాధాకరం. కార్మికుల సమస్యలు కేవలం ఆర్థిక సమస్యలు కావు - అవి వారి కుటుంబాల భవిష్యత్తుకు సంబంధించినవి. అందుకే బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ కార్మికుల పక్షాన నిలుస్తుంది," అని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు మాట్లాడుతూ, "ఈ దీక్షలో కూర్చున్న ప్రతి కార్మికుడి వెనుక ఒక కుటుంబం ఉంది, వారి ఆశలు, వారి బతుకు ఉన్నాయి. న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు ఈ పోరాటం ఆగకూడదు. కార్మికుల ఐక్యతే వారి బలం," అని అన్నారు. కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ దీక్షలో జేఏసీ కన్వీనర్ పాటి సోమిరెడ్డి, కోకన్వీనర్ సానికొమ్ము రామచంద్రారెడ్డి, శ్రమశక్తి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (బీఆర్టీయూ) అధ్యక్షుడు కుందూరు పెద్ది రెడ్డి, జనరల్ సెక్రటరీ సింగరపు సతీష్, జేఏసీ సభ్యులు మేకల శేషమ్మ, రామిశెట్టి లక్షీ ్మ, కోడూరు శ్రీనివాసరావు, చుక్కపల్లి బాలాజీ, వీరంరెడ్డి సీతారామిరెడ్డి, గల్లా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. దీక్షలో పాల్గొన్న కార్మికులకు నాయకులు పూలమాలలు వేసి సంఘీభావం తెలుపగా, మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధన కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

# కార్మిక విజయానికి సంకేతం, మేడే

ఖమ్మం టౌన్,ప్రభాతవార్త మే 1:

40,25వడివిజన్ లో ఘనంగా మేడే ఉత్సవాలు..డివిజన్ లో రెపరెపలాడిన ఎర్రజెండా..కార్మికలోకం సాగించిన ఐక్య పోరాటాలతో దక్కిన ఫలితానికి మేడే ప్రతి రూపమని సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి ఎస్.కె నాగులు మీరా అన్నారు...ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లోని స్థానిక 40 డివిజన్ తుమ్మల గడ్డ ఏరియా లో 25 వ డివిజన్ రిక్కా బజార్ సెంటర్ లో మేడే ఉత్సవాలు ఘనంగా జరిగాయి.. ఈ మేడే ఉత్సవ భాగంగా సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి ఎస్.కె నాగుల్ మీరా చేతుల మీద సిపిఎం జెండాను ఎగురవేశారు... తొలిత సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జబ్బార్ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జబ్బార్ మాట్లాడుతూ.. కార్మి కులు ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 44 చట్టాలను మోదీ ప్రభుత్వం తొలగించి తీరని ద్రోహం చేసిందన్నారు. మేడే స్ఫూర్తితో ఐక్యపోరాటాలు సాగించి బీజేపీ ప్రభు త్వానికి గుణపాఠం నేర్పాలని, హక్కుల పునరుద్ధరణ కోసం మేడే స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని 25 వ డివిజన్ లో కూడా రిక్కా బజార్ సెంటర్ లో వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ వంజాకు లక్షీ ్మనారాయణ చేతుల మీద సిపిఎం పార్టీ జెండాను ఎగురవేశారు..ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి రచయిత నాదెండ్ల శ్రీను, ఖమ్మం నగర సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు షేక్ బేగం ,కూరపాటి శ్రీనివాస్, సిఐటియు వన్ టౌన్ కన్వీనర్ పుట్టా రవి, ఐద్వా డివిజన్ మహిళా అధ్యక్షురాలు భాగం అజిత, డివైఎఫ్ఐ ఖమ్మం డివిజన్ కార్యదర్శి రావులపాటి నాగరాజు,40వ డివిజన్ శాఖ కార్యదర్శి కూరపాటి సతీష్, 41వ డివిజన్ శాఖ కార్యదర్శి షేక్. పాషా, 25 వ డివిజన్ శాఖ కార్యదర్శి నాగిశెట్టి యాదగిరి, వన్ టౌన్ కమిటీ సభ్యులు ఉమ్మినేనిరాంబాబు,ధనాలకోట రవికుమార్, , గట్టు గిరిదర్, దాసరి నాగేశ్వరరావు, షేక్ సత్తార్ మియా, షేక్ ఫరీదా ,రిటైర్ ఆర్ టి సి షేక్ షరీఫ్, ఎస్కే సాహెబ్ హుస్సేన్ శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు..

# ఆదర్శనీయం...!

## రాజ్యాంగంపై ప్రమాణం

## మణుగూరులో వినూత్నంగా వివాహం



మణుగూరు, ప్రభాతవార్త, మే 01:



మణుగూరు మండలంలో ఒక యువ జంట వినూత్నంగా ఆలోచించి, అంబేద్కర్ పద్ధతిలో రాజ్యాంగంపై ప్రమాణం చేసి, అందరికీ ఆదర్శప్రాయంగా నిలబడ్డారు. మణుగూరులోని పూరేటి యాకోబు,సువర్ణ దంపతుల కుమారుడు రాజ్కిరణ్ సామికలు శుక్రవారం మణుగూరు ఏరియాలోని ఫంక్షన్ హాల్ లో డాక్టర్ కొచ్చర్ల శ్రీనివాసరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు లక్ష ్మయ్య ఆధ్వర్యంలో రాజ్యాంగం ద్వారా వివాహం జరిపించారు. నూతన వధూవరులకు ముందుగా అంబేద్కర్, బుద్ధుని చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి సమక్షంలో దండలు, రింగులు మార్చుకొని అక్షి ంతలతో, రాజ్యాంగంపై ప్రమాణం చేసి, ప్రమాణ పత్రాలు చదివించి వినూత్నంగా వివాహం జరిపించారు. ఈ వివాహం చూసేందుకు చుట్టుపక్కల వారు, బంధువులు వందల మంది హాజరై, నూతన దంపతులకు అక్షి ంతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కొచ్చర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలా వివాహాలు జరిపించుకోవడం అభినందనీయమని, ఇప్పటికి ఎన్నో పెళ్లిళ్లు చేసినామని, అన్నిచోట్ల ఉచిత సర్వీస్ ఇస్తున్నామని, ఇలా చేయటం పట్ల మేము చదువుకున్న చదువుకు, అంబేద్కర్ ఆశయాలకు పాటిస్తున్నందుకు, ఎంతో ఆనందంగా ఉంది అని ఆయన తెలిపారు.

# 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలి

## ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలు

## రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల...

**కొత్తగూడెం, మే 1 ప్రభాతవార్త:**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పక్కడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర నీటిపారుదల, పవర్ సరఫరాల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అమలు, నీట్ పరీక్ష నిర్వహణ, ధాన్యం కొనుగోలు, ప్రజావాణి అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం చేపట్టిన ప్రజావాణి ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పించడం, వ్యవసాయ ఉత్పత్తి పెంపు, ప్రభుత్వ పథకాల వినియోగాన్ని విస్తరించడం లక్ష ్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. 4వ తేదీన జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నేల నమూనాల సేకరణ చేపట్టి, వాటిని పరీక్షి ంచి రైతులకు వారి భూమికి అనుకూలమైన పంటలను ఎంపిక చేసుకునేందుకు మార్గదర్శకాలు అందించాలని, రైతు నమోదు చేపట్టాలని తెలిపారు. 5వ తేదీన ఉద్యాన పంటల ప్రోత్సాహం, నూనె గింజల పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచే చర్యలపై రైతులకు అవగాహన కల్పించాలని, విభిన్న పంటలను సాగు చేయడం ద్వారా ఆదాయం పెంపుపై దృష్టి సాధించేలా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. 6వ తేదీన రైతులకు తక్షణ, దీర్ఘకాలిక పంట రుణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో మౌలిక సదుపాయాలు, కనీస మద్దతు ధర విధానం, మార్కెట్ కమిటీ వినియోగంపై రైతులకు వివరించాలని, 7వ తేదీన ఆధునిక వ్యవసాయ పద్ధతులలో భాగంగా వ్యవసాయ డ్రోన్ ప్రదర్శనలు, విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి కుసుమ్ పథకంపై రైతులకు వివరించి, సౌర శక్తి వినియోగంపై అవగాహన పెంపొందించాలని తెలిపారు. 8వ తేదీన పశుసంవర్ధక, మత్స్యశాఖల ఆధ్వర్యంలో పశువుల జాతి మెరుగుదల, చేపల ఉత్పత్తి పెంపు, వేసవి కాలంలో పశువుల సంరక్షణపై రైతులకు అవసరమైన సూచనలు అందించాలని, 9వ తేదీన నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో కాలువల శుభ్రపరిచే కార్యక్రమాలు, పొదల తొలగింపు, అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించే విధానాలపై చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాబోయే సీజన్‌లో ధాన్యం ఉత్పత్తి అంచనా సుమారు 141 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉండగా ప్రభుత్వం 90 లక్ష మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యాన్ని నిర్ణయించిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు జరుగగా, ఇప్పటి వరకు కనీస మద్దతు ధర కింద రైతులకు 581 కోట్ల 72 లక్షల రూపాయల చెల్లింపులు జరిగాయని తెలిపారు. ధాన్యం సేకరణ లక్ష్యాన్ని సాధించేందుకు ట్యాబ్ ఎంట్రీలు, రవాణా, కార్మికుల అందుబాటు, గోనె సంచుల సరఫరా, హార్వెస్టర్ యంత్రాల వినియోగం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని, వాతావరణ పరిస్థితులను పరిశీలిస్తూ సకాలంలో ధాన్యం సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలలోని రైస్ మిల్లుల సామర్థ్యం, మొక్కజొన్న కొనుగోళ్ల పరిస్థితులపై సమీక్షి ంచి, ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిరాటంకంగా కొనసాగేందుకు ఆయా జిల్లాల కలెక్టర్లు సమన్వయం చేసుకుంటూ అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద కూలీల సమీకరణను మరింత బలోపేతం చేయాలని, పనితీరు తక్కువగా ఉన్న మండలాలు, గ్రామ పంచాయతీలను ప్రత్యక్షంగా సందర్శించి పర్యవేక్షణ చేపట్టి, లక్ష ్య సాధన దిశగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. నమోదు చేసిన అన్ని క్రియాశీల కూలీలకు ఉపాధి కల్పించడం, ప్రతి నివాస ప్రాంతంలో పనులు ప్రారంభించడం, వేసవి దృష్ట్యా ప్రతి పని ప్రదేశంలో నీడ, తాగునీరు, ప్రథమ చికిత్స వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీ పనుల జాబితాలో కనీసం 20 కూలీ ఆధారిత పనులు ఉండేలా చూడాలని, ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్‌ను నియమించి పర్యవేక్షణను బలోపేతం చేయాలని తెలిపారు. కూలీల హాజరు, పనితీరు మెరుగుపర్చడానికి ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి, పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. గ్రామపంచాయతీ స్థాయిలో సర్పంచ్ సమక్షంలో క్రియాశీల కూలీలతో సమావేశాలు నిర్వహించి, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ చర్యల ద్వారా ఉపాధి హామీ పథకం సమర్థవంతంగా అమలై, గ్రామీణ కూలీలకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో నోడల్ అధికారిగా రాజస్వ మండల అధికారిని నియమించి ప్రజావాణి కార్యక్రమ నిర్వహణకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు స్వీకరించిన 30 రోజులలోగా పరిష్కరించాలని, లేనిపక్షంలో తిరస్కరణ, అందుకు గల కారణాలతో దరఖాసుదారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల సంబంధిత వివరాలను పోర్టల్ లో నమోదు చేసి రసీదు అందించాలని, దరఖాస్తుదారులు ప్రజావాణి పోర్టల్ లో తమ దరఖాస్తు స్థితిని తెలుసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు త్రాగునీరు, కుర్చీలు, అత్యవసర వైద్య సేవలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ నెల 3న రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న నీట్ పరీక్ష నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరగనున్న నీట్ పరీక్షకు అభ్యర్థుల హాజరును బయోమెట్రిక్ విధానం ద్వారా తీసుకోవడం జరుగుతుందని, పరీక్ష కేంద్రంలోనికి ఎలాంటి డిజిటల్ పరికరాలు అనుమతించడం జరగదని, పరీక్ష రాసే అభ్యర్థుల తనిఖీ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రశ్నపత్రాల రవాణాపై పోలీస్, రెవెన్యూ, తపాలా శాఖల అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు చేపట్టాలని, పరీక్ష కేంద్రాల వద్ద నిబంధనల ప్రకారం బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంట్రోల్ రూమ్, పరీక్ష కేంద్రాలలో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష ముగిసిన తరువాత ఓ.ఎం.ఆర్. పత్రాల తరలింపు నిబంధనల ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. పరీక్షా సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా, వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందిని నియమించి, ఓ.ఆర్.ఎస్., అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. దివ్యాంగ అభ్యర్థుల కొరకు సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. జనగణన అధికారి భారతి హోళ్ళికేరి మాట్లాడుతూ... జనగణన 2027లో భాగంగా మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గడన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీ వరకు జరగనున్న స్వీయ గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని, ఇందుకుగాను అవసరమైన సామాగ్రి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉందని, 95 శాతం కేటాయించిన ప్రకారంగా అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు, యువత స్వీయ గణన చేసుకునేలా అవగాహన కల్పించాలని, టామ్ టామ్, దినపత్రికలు, ఛానల్ ద్వారా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. 33 ప్రశ్నలకు సరైన సమాధానం అందించాలని, స్వీయ గణన ప్రక్రియ అనంతరం వచ్చిన సంఖ్యను భద్రపరచుకుని గణన అధికారులు ఇంటికి వచ్చిన సమయంలో అందించేలా ప్రజలకు వివరించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యచరణలో భాగంగా ఈ నెల 4వ తేదీ నుండి 9వ తేదీ వరకు రైతు వారోత్సవాలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. పంట ఉత్పత్తులు, ధాన్యం కొనుగోలు, విభిన్న పంటల సాగు, ఆదాయ అభివృద్ధి అంశాలపై రైతులకు వివరించి అభివృద్ధి దిశగా ప్రోత్సహిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అధికారుల సమన్వయంతో తగు చర్యలు చేపడతామని తెలిపారు. నీట్ పరీక్ష నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని, అధికారుల సమన్వయంతో జిల్లాలో పరీక్షను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియ కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు శిక్షణ అందించడం జరుగుతుందని, స్వీయ గణన కార్యక్రమాన్ని ప్రోత్సహిస్తూ జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, ఇరిగేషన్ ఈ ఈ అర్జున్, పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, వ్యవసాయ అధికారి బాబురావు, మార్కెటింగ్ అధికారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు

**కల్లూరు, మే 01, ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కల్లూరులో కార్మికులు కార్మిక జండాలను కార్మిక ఏఐటీయూసీ ప్లే కార్డులతో జాతీయ రహదారిపై మేడే వర్ధిల్లాలి.. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.. ప్రపంచ శాంతి వర్ధిల్లాలి ..ఏఐటియుసి జిందాబాద్.. అంటూ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మే డే ప్రత్యేకతను జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు వివరించారు. మున్సిపాలిటీ కార్యాలయం ముందు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మేడే ప్రత్యేకతను చాటారు. మేడే కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ కార్మిక సంఘ నాయకులు ఊడల కృష్ణమూర్తి, వజేర్మియా, ప్రకాష్ ,చిన్న, మునిరాజ్, పాల్గొన్నారు అనంతరం మేడే శుభాకాంక్షలు ఒకరు నొకరు తెలుపుకున్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా కార్మికుల దినోత్సవ వేడుకలు

### గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ కార్యక్రమం

### పారిశుద్ధ్య కార్మికులకు మాస్కులు బ్లౌజులు పంపిణీ

**చంద్రుగొండ ప్రభాతవార్త:**



అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) వేడుకలు చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, పార్టీల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేసారు. హమాలీలు, తాపీ మేస్త్రీలు, ఆటో యూనియన్ డ్రైవర్లు, పంచాయతీరాజ్ కార్మికులు, అసంఘటిత కార్మికులు మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... కార్మికుల హక్కుల సాధన కోసం తమ రక్తాన్ని చిందించి సాధించిన రోజునే మేడే అని పలువురు వ్యక్తులు పేర్కొన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కుక్కడపు విఎన్ నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి సంకా విఎన్ సునీల్ కుమార్ ట్రెజరర్ కుక్కడపు విఎన్ ప్రసాద్, ఆర్యవైశ్యులు చీదెళ్ల పవన్ కుమార్, సుధా, లగడపాటి రంగారావు, పసుమర్తి కిషోర్, ఆధ్వర్యంలో మేడే సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు మాస్కులు బ్లౌజులు పంపిణీ చేసారు. గుర్రాయిగూడెం గ్రామంలో మేడేను పునస్కరించుకొని గ్రామ సర్పంచ్ పద్దం రమేష్, ఉపసర్పంచ్ శీలం రమేష్ రెడ్డి, వార్డు మెంబర్లు పాయం మాధవి, కాసిన్ని కవిత, గ్రామ పెద్దలు రేకం నరేష్ చిట్లూరి రామారావు, ఉపాధి హామీ కార్మికులకు స్వీట్స్, మందులు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీతాయిగూడెం సర్పంచ్ రామ లక్ష ్మయ్య, అఖిలపక్ష నాయకులు కార్మిక నాయకులు పెద్దిని వేణు, బొర్రా కేశవరావు, ఎస్ కే ఉమర్, వరికూటి వెంకట్రావు, రామడుగు వెంకటాచారి, విప్పర్ల వెంకటేశ్వర్లు, జడ శ్రీను, కనకం ఆంజనేయులు, గంగుల మాలయ్య, ఉప సర్పంచ్ మాయర సర్వేష్, లక్షీ ్మనారాయణ, తదితరులు




పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు యూనిఫామ్ దుస్తులు అందజే

**కల్లూరు, మే 01, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పెద్దకోరుకోండి గ్రామపంచాయతీ రైతు వేదిక నందు మే డే కార్మికుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం గౌరవ సర్పంచ్ దేవవరపు నాగమణి ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు (మల్టీ పర్పస్ వర్కర్స్ ) యూనిఫామ్ దుస్తులు అందించి శాలువ తో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ తోటపల్లి చిన్న కాంతమ్మ, కార్యదర్శి వినయ్ కుమార్, వార్డు సభ్యులు నర్సమ్మ, జయమ్మ, షల్మ, రామారావు, మోహన్ రావు, కుటుంబ రావు, రామకృష్ణ , గ్రామ నాయకులు దేవవరపు సత్యనారాయణ, మర్శకట్ల బాలరాజు, గూడూరు వెంకటరెడ్డి, మేదరమెట్ల శేషయ్య, మోహనరెడ్డి,అభిలాష్, రాము, సతీష్, వెంకి, నరసింహ రావు, వెంకటరావమ్మ, శ్రీనివాసరెడ్డి, ఏడుకొండలు, సలీం, అశోక్, పీరయ్య, కొనకాల వీరయ్య పాల్గొన్నారు.



## ఉమ్మడి ఖమ్మం జిల్లా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి...

### గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 1 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలన లో భాగంగా నిరుద్యోగులకు మంచి కార్యక్రమాలు చేస్తున్నారని స్థానిక యువత అందుపుచ్చుకోవాలని గ్రంథాలయ చైర్మన్ వీరబాబు కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయంలో ఆయన మాట్లాడుతూ.. మే 4వ తారీఖున ఉమ్మడి ఖమ్మం జిల్లా జాబ్ మేళాకు పెద్ద ఎత్తున మంచి కంపెనీలు సీఎం సూచన మేరకు వస్తున్నారని అందరూ కూడా పెద్ద ఎత్తున యువత హాజరుకావాలని కోరారు. ఏదైతే సాధించుకున్న తెలంగాణలో



సీఎం సారిద్యంలో యువతకు పెద్దపీట వేస్తున్నారని యువకులందరూ కూడా సంతోషం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున నాలుగో తారీఖున జరిగే జాబ్ మేళాకు యువత పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి మణిమృదుల, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులుగా కిన్నెర వెంకన్న

### ఉపాధ్యక్షులుగా దివ్య తేజ

సుజాతనగర్, మే 1 ప్రభాతవార్త:





యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ అధ్యక్షతన సుజాతనగర్ మండల సర్పంచ్ అధ్యక్షులుగా కిన్నెర వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా దివ్య తేజ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సుజాతనగర్ మండల పదిమంది సర్పంచ్ లు హాజరయ్యారు. జానకిరామ్ సర్పంచ్, శ్రీకాంత్ సర్పంచ్, సునీత సర్పంచ్, వజ్జ రామారావు సర్పంచ్, నునావత్ సంతోష్, ఎట్టి భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో మేడే వేడుకలు...

**లక్ష్మీదేవిపల్లి, మే 1 ప్రభాతవార్త:** సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మే డే వేడుకలు నిర్వహించారు. మండలంలోని 31 పంచాయతీల్లో సిపిఐ జెండాలు ఎగిరాయి. జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొని మాట్లాడారు. బావార్చి సెంటర్లో జరిగిన మేడే లో లోతువాగు సర్పంచ్ ఈసం కళ్యాణ్,ఉప సర్పంచ్ పాషా. ప్రశాంత్ నగర్ వార్డ్ నెంబర్ బిల్లా, సిపిఐ నాయకులు సుజిత్, ఈసం రాములు, కుటుంబరావు, ఏఐటియుసి నగేష్, ఫహీమ్, అస్మత్, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.



## కార్మికుల సంక్షేమంపై దృష్టి సారించాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్

కొత్తగూడెం లీగల్, మే 1 ప్రభాతవార్త: మే డే సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో కూలి లైన్ రైతు మార్కెట్, కొత్తగూడెం ఎదురుగా ఉన్న బిల్డింగ్ కన్స్ట్రక్షన్ ఆల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మీటింగ్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికుల కృషి దేశ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో బిల్డింగ్, ఇతర కార్మికుల పాత్ర ఎంతో గొప్పదని తెలిపారు. కార్మికులు తమ హక్కులు, సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, కార్మికులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి




న్యాయ సేవా సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి.పురుషోత్తం రావు, సొసైటీ సభ్యులు , ప్రెసిడెంట్ గాజుల రామచంద్రరావు, వైస్ ప్రెసిడెంట్ ఏం వెంకటేశ్వరరావు, సెక్రటరీ కృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ హఫీజ్, డి వెంకటేశ్వరరావు, కార్మికులు పాల్గొన్నారు.

## టిబిజికెఏస్ ఆధ్వర్యంలో మే డే వేడుకలు

కొత్తగూడెం టౌన్, మే 1 ప్రభాతవార్త:



అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా రామవరం టిబిజికెఏస్ కార్యాలయంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్య ప్రదాన కార్యదర్శి కాపు కృష్ణ జెండా ఆవిష్కరణ అనంతరం ఆయన ప్రసంగించారు... ఉత్పత్తి రంగంలో దేశ సంపదను సృష్టిస్తున్న సింగరేణి కార్మికుల కష్టం మరువలేదని ఆయన తెలియచేశారు. మే డే స్ఫూర్తితో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్మిక హక్కుల పరిరక్షణ, సంస్థ ప్రగతి నే లక్ష్యంగా పని చేస్తోందని ఆయన తెలియచేశారు.. కేసీఆర్ పాలనలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గుర్తింపు కార్మిక సంఘం గా కొనసాగిన సమయంలో సింగరేణి కార్మిక సంక్షేమానికి అందించిన పథకాలను, సాధించిన హక్కులను ఆయన గుర్తు చేశారు.. కార్మిక హక్కుల పరిరక్షణ, కొత్త హక్కుల సాధన కోసం గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ దిశ నిర్దేశం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి నాయకత్వంలో టి బి జి కె యస్ చేస్తున్న కార్యాచరణ, ప్రణాళికలు ఆయన వివరించారు.1886 సంవత్సరంలో చికాగో నగరంలో 3 లక్షల మంది కి పైగా కార్మికులు 08 గంటల పని దినాల కోసం రోడ్డు పైకి వచ్చి స్వచ్ఛందంగా శాతియుతంగా నిరసన చేస్తుంటే విచక్షణ రహితంగా పోలీస్ లు జరిపిన కాల్పుల్లో 06 గురు కార్మికులు మరణించినారని కొంత మంది నాయకులను ఉరి తీశారని, మరి కొంత మంది అశువులు బాశారని వారందరి ప్రాణ త్యాగాలకు గుర్తుగా మే డే ను జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు...భారత దేశంలో 1923 లో చెన్నయ్ లో మే డే ఉద్యమం ప్రారంభమైనప్పటికీ బ్రిటిష్ వైస్రాయ్ కౌన్సిల్ లో కార్మిక సభ్యుడిగా ఉన్న అంబేద్కర్ కార్మిక చట్టాలు రూపకల్పన చేశారని 08 గంటల పని దినాల నినాదాలను చట్టం రూపంలోకి మార్చిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని ఆయన కార్మిక వర్గానికి అందించిన చట్టాలే నేడు ప్రతి కార్మికుడికి శ్రీరామ రక్ష లాగా నిలుస్తున్నాయని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య సెంట్రల్ కమిటీ మెంబర్స్ కాగిత విజయకుమార్,బోరింగ్ శంకర్,మహేందర్, వెంకటేశ్వర్లు, తిరుపతి,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌతమ బుద్ధుని జయంతి...

లక్ష్మీదేవిపల్లి, మే 1 ప్రభాతవార్త: బుద్ధ పూర్ణ సందర్భముగా కారుకొండ రామారావు గ్రామపంచాయతీ యందు బౌద్ధ ఆరామాల వద్ద గౌతమ బుద్ధుని 2470 జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగినది. మొదటగా గౌతమ్ బుద్ధునికి పూల అలంకరణ చేసి కొవ్వొత్తులతో దీపాలు వెలిగించడం, స్వీట్లు కూడా స్వీట్లు ఆరాధించడం జరిగింది. గౌతమ్ బుద్ధుని ముఖ్య సూత్రాలు అయిన బుద్ధం శరణం గచ్ఛామి ధర్మం చరణం గచ్ఛామి సంఘం చరణం గచ్ఛామి అని ప్రార్థనలు చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో అంతోటి నాగేశ్వరరావు, డాక్టర్ మాలతి లైసెన్ ఆఫీసర్ కార్పొరేట్ ఏరియా, కోట శ్రీనివాసరావు



సెంట్రల్ వర్క్ షాప్, జిమ్మిడి మల్లేష్ ట్రెజరర్, మొగిలి పాక రవికుమార్, చెరుపెల్లి నాగరాజు, వంగపండ్ల సుమన్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతపై జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రత్యేక దృష్టి

### ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్మాణాలు గడువులోపు పూర్తి చేయాలి

చంద్రుగొండ ప్రభాతవార్త: చంద్రుగొండ మండల పరిధిలోని దామరచర్ల గ్రామంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి ఇళ్ళను సమగ్రంగా పరిశీలించారు. గ్రామంలో మొత్తం 35 ఇళ్లకు అనుమతులు మంజూరు కాగా, అందులో 28ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, మిగిలిన 7 ఇళ్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దామరచర్ల గ్రామంలో సి లక్ష్మి , బి. హనుమంతరావు, బి రవి, లబ్ధిదారుల ఇళ్లను ప్రత్యక్షంగా సందర్శించి నిర్మాణ నాణ్యత, పనుల పురోగతిని సవివరంగా పరిశీలించారు. లబ్ధిదారుతో నేరుగా మాట్లాడి



ఇప్పటివరకు జరిగిన వ్యయం, ప్రభుత్వం నుండి విడుదలైన నిధులు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి జగదీశ్వర ప్రసాద్, ఎంపీఓ ఖాజా మొహినద్దీన్, ఆర్ఐలు అశోక్ ,తిరుపతిరావులు పంచాయతీ సెక్రెటరీ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య స్కూల్లో ప్రవేశానికి ఇద్దరు విద్యార్థులు అర్హత

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 1:** మండల కేంద్రంలోని సాయి ఎక్సలెంట్ ప్రైవేట్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు భవ్య శ్రీ, సాయి యోగేష్ ఇద్దరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్లో ఆరవ తరగతిలో ప్రవేశానికి అర్హత సాధించారు. ప్రవేశ పరీక్షలో ప్రతిభను చాటిన ఇద్దరు విద్యార్థులను శుక్రవారం ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



పాఠశాల డైరెక్టర్ జక్కుల శివకుమారి, ఉపాధ్యాయులు రమేష్, నభీన, సత్యవతి, ప్రశాంతి, భార్గవి పాల్గొన్నారు.

# కార్మికులు కర్షకులే దేశ ఆర్థిక వ్యవస్థకు పునాదులు

## కార్మిక నల్ల చట్టాలను రద్దు చేయాలి

## ఘనంగా మే డే ఉత్సవాలు

మధిర మే 1 ప్రభాతవార్త:



దేశ ఆర్థిక వ్యవస్థకు కార్మికులు కర్షకులు పునాదులని వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని వామపక్ష కార్మిక సంఘాల నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకుని వామపక్ష కార్మిక సంఘాలు ఏఐటియుసి సిఐటియు తృత్వంలోని ఆర్టీసీ కార్మిక సంఘాలు ఆటో వర్కర్స్ హమాలీ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు బెజవాడ రవిబాబు, చెరుకురి, వెంకటేశ్వరరావు, ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకులు తిమ్మినేని రామారావు అరుణ్ కుమారి, పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు, సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, శ్శీల నరసింహారావు, తదితరులు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ, ఐక్యత మరియు పోరాట స్ఫూర్తి అవసరాన్ని వివరించారు. దేశంలో రాష్ట్రంలో పాలన సాగిస్తున్న ప్రభుత్వాలు సంఘటిత అసంఘటితరంగాలోని కార్మికుల హక్కులను కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. వ్యవసాయ శ్రామికులు కూలీలు కర్షకులు దేశ ఆర్థిక ఉన్నతకి



పునాదులుగా ఉన్నారని వారి సంక్షేమం కోసం హక్కుల పరిరక్షణ కోసం చేసిన చట్టాలను అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల చట్టాలను తక్షణమే ఉపసంహరించుకుంటూ దేశంలో పారిశ్రామికీకరణ రంగంలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యాలతో నెలకొల్పుతున్న పరిశ్రమలలో చట్టాలు అమలు కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు ఆరోగ్య సంక్షేమ పరిస్థితులను మెరుగుపరిచి రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచీకరణ నేపథ్యంలో కొనసాగుతున్న మానవ వనరులను దేశంలోనే పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పారిశ్రామిక వికేంద్రీకరణ చర్యలను చేపట్టాలని, తద్వారా దేశంలో యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. మేడే ఉత్సవాలు వాడ వాడల గ్రామ గ్రామాన ఈగ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో కొనసాగాయి.

### ఐఎన్టియుసి ఆధ్వర్యంలో:

మే డే దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్టియుసి కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఐఎన్టియుసి జిల్లా నాయకులు కోరంపల్లి చంటి, షేక్ బాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో కార్మికుల కర్షకుల సంక్షేమం అభివృద్ధి ప్రభుత్వ రంగ పరిశ్రమల స్థాపన ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి చర్యలు కొనసాగాయన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల నల్ల చట్టాలను తీసుకువచ్చి ఉపాధి అవకాశాలపై కార్మికుల శ్రమ దోపిడి పై తీవ్ర ప్రభావం చూపే విధంగా పనిచేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరం శెట్టి కిషోర్, మిర్యాల రమణ గుప్తా నాతో పాటు కౌన్సిలర్లు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై ప్రత్యేక దృష్టి

## ట్రాన్స్పోర్ట్‌తో పాటు గోడౌన్లలో నిల్వ చేసుకునేందుకు అవకాశం

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

మధిర మే 1 ప్రభాతవార్త:

ధాన్యం మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియలో జరుగుతున్న ఇబ్బందులపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలతో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ శుక్రవారం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. నియోజకవర్గ పరిధిలోని చింతకాని మండలం నాగులవంచ లోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని, మధిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని కొనుగోలు



కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కు ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, మార్కెటింగ్ అధికారులు సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మధిర ఎరుపాలెం బోనకల్ మండలాల్లో గోడౌన్లలో కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన దాన్యం మొక్కజొన్నలను నిలువ చేసుకునే అవకాశాలపై వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్ ట్రాన్స్పోర్ట్ కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రెండు రోజుల్లో మార్గదర్శకాలను విడుదల చేసి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల ధాన్యం మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామని ఆయన తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల నుండి వచ్చిన పంటలను కాటాలు వేసి గోడౌన్లకు తరలించే విధంగా మార్కెటింగ్



యంత్రాంగం చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో జరుగుతున్న జాప్యం వలన రైతుల పడుతున్న ఇబ్బందులపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు సమాచారం అందించిన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ పంపడం తో పాటు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడం కొనుగోలు చేసిన సరుకులు గోడౌన్ లోకి తరలించేందుకు అవసరమైన ట్రాన్స్పోర్ట్ ప్రక్రియను కల్పించేందుకు కృషి చేయడం పట్ల ఆయన రైతుల పక్షాన డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట డిఎమ్ఓ ఎండి ఆల్లీమ్, తాహసిల్దార్ ఆర్.రాంబాబు, తదితరులు ఉన్నారు.

# చారిత్రాత్మక చైతన్య దినం మేడే..

## సిపిఐ మండల కార్యదర్శి యంగల

**బోనకల్, ప్రభాతవార్త:** చారిత్రాత్మక చైతన్య దినమే మేడే అని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని రాయన్నపేట తూము ప్రకాశరావు భవన్, అంబేద్కర్ సెంటర్ లలో 141వ మేడే కార్మిక దినోత్సవాన్ని సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సమితి తూము రోషన్ కుమార్ తో కలిసి ఆయన పాల్గొని ప్రసగించారు. 19వ శతాబ్దంలో పరిశ్రమలలో పనిచేసేందుకు అసం ఖ్యాకంగా కార్మికులు అవసరం ఏర్పడిందని, పెట్టుబడిదారులకు శ్రామి కులతో బానిసల్లాగా పనిచేయించి అధిక లాభాలు పొందేవారని అన్నారు. కనీసం వసతులు, తిండి, బట్ట, నివాసం వంటివి కల్పించ కుండా కనీసం రోజుకు 16 నుంచి 20 గంటలు పనిచేయించేవారని తెలిపారు. పనిస్థలంలో సరైన గాలి, వెలుతురు ఉండేవి కావని, దాంతో కొందరు కార్మికులు ప్రమాదాలకు గురై



ప్రాణాలు కోల్పోయేవారని అన్నారు. ఈ పరిస్థితికి భిన్నంగా శ్రమ దోపిడి నుంచి బయటపడేం దుకు కార్మికులు తమ హక్కుల కోసం రక్తం చిందించి పోరాడి సాధిం చుకున్న రోజు మేడే అని అన్నారు. చికాగో నగరాన ఎనిమిది గంటల పనివిధానం కోసం ఎర్రజెండా కోట్లాడేదని, దీనిని కార్మికులు ప్రజలు మరిచిపోకూడదని ఆయన అన్నారు. కేంద్రం ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని, అటువంటి ప్రభుత్వాలు కూలిపోక తప్పదని హెచ్చరించారు. బానిసలను విముక్తి చేయడమే ఎర్రజెండా కర్త వ్యమన్నారు. కార్మికుల శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ ఎనిమిది గంటల పనిదినం అమలులోకి రావడం జరుపుకునే పండగే కార్మికుల దినోత్స వమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచంద్రరావు, మండల కార్య వర్గ సభ్యులు బొమ్మినేని కొండలరావు, బొమ్మినేని నాగేశ్వరరావు, తూము కోటయ్య, మహిళా నాయకురాలు మరిదు ఈశ్వరమ్మ, సొసైటీ డైరెక్టర్ మరీదు వెంకటేశ్వర్లు, ఏదుల్ల సత్యం, తోటపల్లి సునీత తదితరులు పాల్గొన్నారు.




# డీఎస్పీగా పదోన్నతి పొందిన రాజిరెడ్డిని అభినందించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:



సిటీ స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు నిర్వహిస్తూ డీఎస్పీ గా ఉద్యోగన్నతి పొందిన సిహెచ్. రాజిరెడ్డి ని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్

## రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి

చంద్రుగొండ ప్రభాతవార్త:



చంద్రగొండ మండలం దామరచర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి, అక్కడ జరుగుతున్న కొనుగోలు ప్రక్రియను సమగ్రంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా స్వీకరిస్తున్నారా అనే విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించి, సంబంధిత అధికారులను వివిధ అంశాలపై ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధాన్యంలో తేమ శాతాన్ని నిర్ధారించడానికి ఉపయోగిస్తున్న మాయిశ్చరైజింగ్ యంత్రం పనితీరును కలెక్టర్ పరిశీలించారు. తేమ శాతం నిర్ధారణలో ఎలాంటి లోపాలు లేకుండా, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా పరీక్షించి వెంటనే కొనుగోలు ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. రైస్ మిల్లులకు ధాన్యం ట్యాగింగ్ విధానం, కొనుగోలు రిజిస్టర్ల నిర్వహణ, టోకెన్ పంపిణీ వ్యవస్థపై సమగ్ర సమాచారం సేకరించారు. టోకెన్లను సమయానికి జారీ చేసి రైతులు అనవసరంగా వేచి ఉండకుండా చూడాలని, ప్రతి రైతుకు పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. కొనుగోలు కేంద్రంలో సరైన రికార్డుల నిర్వహణ ఎంతో కీలకమని, ప్రతి నమోదు ఖచ్చితంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం రైతులకు మద్దతుగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, ప్రతి రైతు లాభపడేలా చూడటం అధికారుల బాధ్యత అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ డి జగదీశ్వర ప్రసాద్, మండల వ్యవసాయ శాఖ అధికారి జి వినయ్, ఎంపీఓ ఖాజా మొయినుద్దీన్ ఖాన్, ఆర్ ఐ లు అశోక్, తిరుపతిరావు, పంచాయతీ సెక్రెటరీ ఇస్మాయిల్ , రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏరియాలో ఎగిరిన ఎర్రజెండా...

## ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు

**రుద్రంపూర్, మే 1 ప్రభాతవార్త:**

కార్మిక హక్కులను హరించాలని చూస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎండగట్టే విధంగా ఎఐటియుసి యూనియన్ ఇచ్చే పిలుపుకు కార్మికులంతా ఏకమవాలని ఎఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున్ రావు పిలుపునిచ్చారు. కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్స్ లో శుక్రవారం ఉదయం 141వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్మికులకు హృదయపూర్వక మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 44 లేబర్ చట్టాలను 4 కోడ్లుగా విభజించి కార్మిక హక్కులను హరించే విధానాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్నదని విమర్శించారు. అలాగే 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పనిదినం కోసం కార్మికులు చేసిన చారిత్రాత్మక పోరాటాన్ని, వారి త్యాగాలను స్మరించుకున్నారు. అదేవిధంగా ఆర్‌సిహెచ్‌పి, సివిల్, పివికే5



గనులలో ఎఐటియుసి ఆధ్వర్యంలో ఉత్తమ కార్మికులను ఎంపిక చేసి వారిని సన్మానించి"శ్రమశక్తి అవార్డు"లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, సహాయ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్. నాగేశ్వరరావు, గుమ్మడి వీరయ్య,పిట్ కార్యదర్శులు భూక్యా రమేష్, మధుకృష్ణ, ఏం ఆర్ కే ప్రసాద్,కమల్, సీనియర్ నాయకులు సురేందర్, సాయి పవన్, మురళి, బండి వెంకటరమణ, కొవ్వూరి రాజేశ్వరరావు,గంగారం,మెంగెన్ రవి ,కోటి, జోసెఫ్, ఏసుపదం, మండల రాజేశ్వరరావు, రమేష్, స్వదీప్, దేవసింగ్,ఇరప కృష్ణ, మహేందర్, రామచందర్, అవినాష్, వినయ్, సాగర్, అప్పారావు, కరుణాకర్, భాను ప్రసాద్, కోటయ్య ,అంకం రవి,తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తుకు బాల భరోసా ఒక వరం..

## మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఘనంగా

## "బాల భరోస" కార్యక్రమం

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, మే 1 ప్రభాతవార్త:**

స్థానిక జిల్లా కేంద్రంలోని రామవరంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రం లో జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి "బాల భరోస" కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యంగా, వారి ఎదుగుదలలో తలెత్తే లోపాలను తొలిదశలోనే గుర్తించి నివారించేందుకు 99 రోజుల ప్రజా ప్రణాళిక లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన"బాల భరోస్తా కార్యక్రమం జిల్లా మహిళా శిశు సంక్షేమం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గతవారం రోజులుగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ముఖ్యంగా సున్నా నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని, పిల్లల్లో ఉండే న్యూరో డెవలప్‌మెంట్ (నాడీ వ్యవస్థ సంబంధిత) సమస్యలు, శారీరక ఎదుగుదల లోపాలు, మానసిక వికాసంలో ఆలస్యం వంటి అంశాలను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా వారికి మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుందని , దానికి అనుగుణంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేసి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలన్నారు. "బాల భరోస" కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సకాలంలో జోక్యం అని పిల్లలలో ఏవైనా లోపాలు ఉన్నట్లు గుర్తిస్తే, వెంటనే వైద్య నిపుణుల పర్యవేక్షణలో చికిత్స ప్రారంభించి, ఆ సమస్య తీవ్రతరం కాకుండా చూడాలన్నారు. ప్రతి చిన్నారి శారీరక మరియు మానసిక స్థితిని నిశితంగా పరిశీలించి, అవసరమైన వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించడం. చిన్నారులు ఆరోగ్యంగా, సంతోషంగా పెరిగేలా చూడటమే కాకుండా, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారిణి జె. స్వర్ణలత లేనినా మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న 2061 కేంద్రాలలో నమోదైన సున్నా నుండి ఐదు సంవత్సరాలలోపు అంగన్వాడి



కేంద్రాలలో నమోదైన పిల్లలను ఆర్బిఎస్కే టీముల ద్వారా ముందస్తు అనారోగ్య గుర్తింపులో భాగంగా న్యూట్రిషన్ హెల్త్ ట్రాకింగ్ సిస్టం ద్వారా జిల్లాలో ఉన్న 60,000 మంది చిన్నారులను 42 ప్రశ్నల ద్వారా ఆన్లైన్ పోర్టల్లో వివరాలను నమోదు చేయడం జరిగిందని, దానికి అనుగుణంగా పిల్లల అభివృద్ధిలో వెనకడుగు, న్యూరో డెవలప్మెంట్, శారీరక లోపాలు ఉన్న పిల్లలను గుర్తించి ఈరోజు జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో ప్రత్యేక పర్యవేక్షణతో కూడిన పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ఈ ఒక్క అవకాశాన్ని సద్వినియోగం ఈరోజు మాత్రమే చేసుకోకుండా సూచించిన తేదీలలో క్రమం తప్పకుండా ఆరోగ్యపరీక్షలు నిర్వహించుకోవాలని, అంగనవాడి టీచర్లను సకాలంలో జోక్యం చేసుకొని స్థానిక ప్రాథమిక వైద్య కేంద్రాలలో చికిత్స అందించి పిల్లల సంపూర్ణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు, ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ,సంతోషంగా , సురక్షితమైన భవిష్యత్తును నిర్మించే బాధ్యత మన అందరిపై ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ 0 నుండి 5 సంవత్సరాల పిల్లలు అందిస్తున్న సేవలను మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని సిబ్బందిని అడిగి తెలుసుకుని మెరుగైన సేవలు అందించాలని, మాతా శిశు సంరక్షణ కేంద్రంలోని ప్రతి విభాగాన్ని పరిశీలించి సూచనలు జారీ చేయడం జరిగింది. తదుపరి "బేటి బచావో" కార్యక్రమంలో భాగంగా "భేటీ జన్మోత్సవ్"నిర్వహించి నెలలోపు జన్మించిన ఆడపిల్లలకు బేటి జన్మోత్సవ్ కిట్లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది డాక్టర్ ప్రతాప్, డాక్టర్ వినోద్, నాగభూషణం, పీడియాట్రిషన్ డాక్టర్లు, జిల్లా స్థాయి ఆర్బిఎస్కే సిబ్బంది, నేషనల్ న్యూట్రిషన్ మిషన్ జిల్లా సమన్వయకర్త పి. సంపత్, సిడిపివోలు లక్ష్మీ ప్రసన్న, వెంకటరమణ, సూపర్వైజర్లు, అంగనవాడి సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక చట్టాలను కాలరాస్తున్న పాలకులు

**44 చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చడం శ్రమశక్తిని దోచుకోవడమే**

**కార్మిక వర్గం ఐక్య పోరాటాల ద్వారానే హక్కులను కాపాడుకోవాలి**

**కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

***కొత్తగూడెం, మే 1 ప్రభాతవార్త:***

మేడే స్ఫూర్తితో అన్యాయమైన విధానాలను ఎదిరించి, పని భద్రత, కనీస వేతనాల సాధన కోసం మరో పోరాట దశకు కార్మిక వర్గం సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం 141వ మేడే ఉత్సవాలు శుక్రవారం సిపిఐ, ఏఐటీయూసీ, అనుబంధ ప్రజా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ప్రధాన కూడళ్లు, హమాలీ అడ్డలు, ఆటో స్టాండ్‌లు, భవన నిర్మాణ కార్మిక క్షేత్రాలు, యూనియన్, పార్టీ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సాబీర్ పాషా ఎర్రజెండాను ఎగురవేసి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోస్టాఫీసు సెంటర్లో నిర్వహించిన భారీ ప్రదర్శన నిర్వహించారు. జెండావిష్కరణల అనంతరం జరిగిన సభల్లో సాబీర్ పాషా మాట్లాడుతూ... చికాగో వీరుల త్యాగఫలం ప్రపంచ కార్మిక వర్గానికి దిక్సూచి అని, నాడు ఎనిమిది గంటల పనిదినం కోసం ప్రాణాలర్పించిన వారి స్ఫూర్తితో హక్కుల రక్షణకు సమరశీల పోరాటాలు సాగించాలని, కేంద్రంలోని పాలకులు కార్పొరేట్ శక్తులకు



ఊడిగం చేస్తూ కార్మిక చట్టాలను నీరుగారుస్తున్నారని మండిపడ్డారు. దశాబ్దాల పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 కోడ్లుగా మార్చి కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం దేశ ప్రయోజనాలకు విఘాతమని, ఈ దుర్మార్గపు విధానాలపై కార్మికులు ఐక్యంగా పోరాడాలని కోరారు. జిల్లా వ్యాపితంగా 723 కేంద్రాల్లో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించి చికాగో అమరవీరుల త్యాగాలు గుర్తు చేసుకున్నామని, కార్మికవర్గ పోరాటాలకు ఈ ఉత్సవాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, ఎస్ కె ఫహీమ్, కె రత్నకుమారి, భూక్యా శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, రాంచందర్, పోలమూరి శ్రీనివాస్, భాగం మాధవరావు, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, ధనలక్ష్మి ్మ, కూరపాటి సుధాకర్, ధర్మరాజు, జహీర్, షాహీన్, మద్దాల హరిత, దాసరి శ్రీనివాస్, అస్మత్, ఏ లక్ష్మీ ్మనారాయణ తదితరులు పాల్గొన్నారు.





**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ప్రాజెక్ట్ పనులు వేగవంతం చేయాలి...

## వీకేసీఎం ప్రాజెక్ట్‌ను సందర్శించిన డైరెక్టర్

**రుద్రంపూర్, మే 1 ప్రభాతవార్త:**



ప్రాజెక్ట్ పనులు వేగవంతంగా, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు తీసుకెళ్లాలని సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్లానింగ్ ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు అధికారులకు సూచించారు. కొత్తగూడెం ఏరియాలోని వీకేసీఎం ప్రాజెక్ట్ ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షి ంచారు. ప్రాజెక్ట్‌కు సంబంధించిన సాంకేతిక, భద్రతా అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. అదేవిధంగా, ప్రాజెక్ట్ పనుల్లో సమన్వయం పెంచి లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని కూడా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు, వీకేసీఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.వి. నరసింహారావు, పీవీకే ఏజెంట్ రామ్ భరోస్ మెహతో, సేఫ్టీ ఆఫీసర్ అనిల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సర్వం సిద్ధం...

## ఈనెల 5 నుండి 8వ తేదీ వరకు మహా ప్రతిష్ఠ పూజలు...

## సిద్ధమైన సీతారామాంజనేయ స్వామి దేవాలయం

**పాల్వంచ టౌన్, మే 1 ప్రభాతవార్త:**

శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయం ప్రతిష్ఠా మహోత్సవాలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసారు. స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఏర్పాట్లు చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పుల్లాయిగూడెం గ్రామంలో భక్తుల సంకల్పంతో నూతనంగా నిర్మితమైన శ్రీ సీతారామాంజనేయ స్వామి వారి దేవాలయం ప్రతిష్ఠా మహోత్సవాలు మే 5 నుండి 8వ తేదీ వరకు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించనున్నారు. మంగళవారం ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనంతో దైవకార్యాలకు మంగళప్రారంభం జరగనుంది. అనంతరం హోమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య వివిధ పూజలు నిర్వహించి ప్రాంతాన్ని పుణ్యమయం చేయనున్నారు. సాయంత్రం ప్రత్యేక దేవతా ఆరాధనలతో భక్తుల మనసులకు ఆధ్యాత్మిక ఆనందం కలిగించనున్నారు. మే 6న బుధవారం ఉదయం పూజలు కొనసాగించబడగా, మధ్యాహ్నం శ్రీ సీతారాముల దివ్య కల్యాణోత్సవం భక్తి భావంతో నిర్వహించబడుతుంది. సాయంత్రం వేదపారాయణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను ధ్యానంలో ముంచెత్తనున్నాయి. మే 7న గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి, మధ్యాహ్నం ప్రతిష్ఠా మహోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేయనున్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు భక్తి సందేశాలను విస్తరింపజేయనున్నాయి. మే 8న శుక్రవారం ప్రధాన కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ఉదయం 5 గంటల నుండి శుభకార్యాలు ప్రారంభమై, ఉదయం 9 గంటల 44 నిమిషాలకు వేదఘోషల నడుమ మహా ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించబడుతుంది. అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్ఠతో ఆలయ మహోత్సవానికి శ్రీకారం చుడనున్నారు. మధ్యాహ్నం 12 గంటల నుండి అన్నదానం నిర్వహించి భక్తులకు ప్రసాదం అందించనున్నారు.



## ఘనంగా మేడే వేడుకలు

**పినపాక,ప్రభాతవార్త,మే 01:**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం మేడేను పురస్కరించుకొని సిపిఐ మండల కార్యదర్శి తోగటి కుమార్ శుక్రవారం పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలుపుతూ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ మిఠాయిలు పంచిపెట్టారు.కార్మికులు ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న 44 చట్టాలను మోదీ ప్రభుత్వం తొలగించి తీరని ద్రోహం చేసిందన్నారు.మేడే స్ఫూర్తితో ఐక్యపోరాటాలు సాగించి బీజేపీ ప్రభుత్వానికి గుణపాఠం నేర్పాలని, కార్మికుల హక్కుల కోసం మేడే స్ఫూర్తితో పోరాడాలని అయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పత్తిపాటి నాగేశ్వరరావు, గద్దం మనోహర్ చారి, పసుపులేటి విజయలక్ష్మి ,,చెన్నయ్య, సర్వేష్,పోలబోయిన సాంబయ్య పద్మనాభ రాజు,సహాయ కార్యదర్శులు కారం రమేష్,కప్ప వెంకటేశ్వర్లు,జిల్లా టిడిపి నాయకులు ధర్మరాజు



శంకర్,ఆటో యూనియన్ సభ్యులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.




## వాడవాడనా ఎగిరిన కార్మిక జెండా

**ఘనంగా మేడే వేడుకలు**

**కార్మిక లోకం కదం తొక్కిన రోజు "మేడే"**

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు**

**చికాగో అమరవీరుల త్యాగాల ఫలితమే ఈ స్వేచ్ఛా జీవితం**

**సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్**

**అశ్వాపురం ప్రభాతవార్త, మే 01:**

అశ్వాపురం మండలం లో సిపిఐ, ఎఐటియుసి,అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు.బిల్డింగ్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ రాయపూడి రాజేష్ అధ్యక్షత న అశ్వాపురం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్, గొల్లగూడెం,మొండికుంట, చింతిర్యాల,అంబేద్కర్ నగర్, అమ్మెర్ద,గోపాలపురం, అశ్వాపురం గౌతమీ నగర్ కాలనీ గేట్ లో మేడే 141వ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, వారుమాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం అనేక త్యాగాలతో కూడిన పోరాటాల వలన హక్కులు సాధించుకోవడం జరిగిందని, చికాగో నగరంలో కార్మికులు ఎనిమిది గంటల పని విధానం కోసం సాగించిన సమరశీల పోరాటం,శాంతియుతంగా కొనసాగుతున్న కార్మిక ప్రదర్శనపై ఖాకీలు అత్యంత దారుణంగా కాల్పులు జరిపి 9 మంది కార్మికులను పొట్టన పెట్టుకున్న సంఘటన ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం రోడ్లపై కొచ్చి పెద్ద ఎత్తున నిరసనను ప్రదర్శనలు కొనసాగించారన్నారు. తప్పని పరిస్థితిలో కార్మికుల డిమాండ్ కు ఆమోదం తెలిపే పరిస్థితికి పాలకవర్గాలు



నెట్టబడ్డాయని,నేడు బీజేపీ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక అనుకూల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక వర్గం సాధించుకున్న హక్కులను హరించే విధంగా ఈ కోడ్ లు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 12 గంటల పని విధానాన్ని , 100 మంది కార్మికులు ఉంటేనే సంఘం పెట్టుకునే హక్కు వంటి కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చారని, కార్మికుల శ్రమను మరింత దోచుకోవడానికి యాజమాన్యాలకు లైసెన్సులు ఇవ్వడమే అని తెలిపారు.ఐక్య ఉద్యమాల ద్వారా కార్మిక వర్గం మెరుగైన అవకాశాలు హక్కుల కోసం పోరాటాలు నిర్వహించడమే ఏకైక పరిష్కారమని అన్నారు. ఈ కార్యక్రమంలోఏఐటీయూసీ అశ్వాపురం మండలం గౌరవ అధ్యక్షులు జక్కుల రామచంద్రరావు,ఏఐటీయూసీ మండల అధ్యక్షులు రాయపూడి రాజేష్,మండల కార్యదర్శి, ఎడెల్లి శ్రీను,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఈనపల్లి పవన్ సాయి,సిపిఐ మండల సహాయ కార్యదర్శులు మేలపుర సురేందర్ రెడ్డి, కొండపర్తి ప్రసాద్, ముత్తబోయిన వెంకటేశ్వర్లు, కొత్తపల్లి సీతారాములు, మల్లబోయిన లింగయ్య, తోట వెంకట నరసయ్య, అక్కెనపల్లి నాగేంద్రబాబు, ముద్దుశెట్టి నరసింహారావు, మోత్కూరు బాబురావు, కంచర్ల రవి,దండి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మొండికుంటలో వారాంతపు సంత

**ప్రజలకు తక్కువ ధరల్లో నిత్యావసర సరుకులు**

**పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోండి**

**మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య**

**అశ్వాపురం,ప్రభాతవార్త,మే 01:**




మొండికుంట గ్రామపంచాయతీ లో నేడు వారాంతపు సంత ప్రారంభం కానుంది. ఈ వారాంతపు సంతను మెయిన్ రోడ్ నుండి రామాలయం పరిసర ప్రాంతం వరకు ప్రధాన రహదారిపై సంత నిర్వహించనున్నట్లు మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శనివారం వారాంతపు సంత నిర్వహిస్తున్నామని, నేటి సాయంత్రం నాలుగు గంటలకు అశ్వాపురం ఎంపిడిఓ ముత్యాలరావు ముఖ్య అతిథిగా విచ్చేసి సంత ను ప్రారంభించిస్తారన్నారు. మొండికుంటతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు మార్కెట్‌కు వెళ్లి కొనలేక ఇబ్బందులు పడుతున్నారని,గ్రామంలో కూరగాయల సంత ఏర్పాటు చేయడంతో చాలా సంతోషంగా ఉందని,తాజా కూరగాయలు రైతుల వద్దనుండి ప్రత్యక్షంగా తీసుకోవడంతో ఆరోగ్యం, వాటితో పాటు కూరగాయలు పండించే రైతులకు దళారుల బాధలు తప్పుతాయన్నారు.పంచాయతీ ఆధ్వర్యంలో సంత ప్రాంగణంలో వ్యాపారస్తులకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, రైతులు, వ్యాపారులు స్వయంగా వచ్చి అమ్ముకునే వెసులుబాటు కూడా కల్పిస్తున్నామని, ఈ సంతలో కూరగాయలు,పండ్లు,గ్రామీణ ఉత్పత్తులు, ఫాన్సీ వస్తువులు సరసమైన ధరలకు లభిస్తాయని, పరిసర గ్రామాల ప్రజలు కూరగాయలు కొనుగోలు చేసి సంత అభివృద్ధికి సహకరించగలరని కోరారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 01:**

అశ్వాపురం మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అశ్వాపురం మండల కేంద్రంలోని సిఐటియు ఆఫీస్ నందు, కాలనీ గేట్ ఎదురుగా, అంబేద్కర్ సెంటర్ నందు, మొండికుంట,మల్లెలమడుగు, రామచంద్రాపురం గ్రామ పంచాయతీలలో జెండాను ఎగురవేసి మేడే వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి పాయ నరసింహారావు, సీనియర్ నాయకుడు సర్గం బాల నరసయ్య,పినికేసి సుధాకర్ రెడ్డి, మంగి వెంకటరమణ, కోమటిరెడ్డి సుందర్ రెడ్డి, దండి రాములు, బొల్లం ఐలయ్య, బొమ్మరాజు రామయ్య, స్వర్గం రాఘవులు,



గొడుగు వెంకన్న,పగడాల అశోక్ రెడ్డి, ఆవుల నరేష్, బొడ్డు రాములు,అవుల సుధాకర్, చెరుకు సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా విధులు నిర్వహించాలి

**ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకతకు ప్రత్యేకంగా ప్రాధాన్య**

**కుటుంబంలోని అందరి సభ్యుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి**

**భద్రాచలం ఐటిడిఏ పివో బి.రాహుల్**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 01:**

ప్రతి ఒక్కరూ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ నిర్వహణలో కచ్చితంగా, సమర్థవంతంగా విధులు నిర్వహించాలని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకతకు ప్రత్యేకంగా ప్రాధాన్యత ఇచ్చి కుటుంబంలోని అందరి సభ్యుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని భద్రాచలం ఐటిడి ఏ పీవో బి.రాహుల్ అన్నారు. అయన శుక్రవారం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఇల్లందు క్లబ్ లో 110పినపాక అసెంబ్లీ నియోజకవర్గం వీఆర్వో, ఏఈఆర్వోలు, బిఎల్వోలు, సూపర్వైజర్లతో స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద ్రచేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను బిఎల్వోలు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో ఇంటింటికి తిరిగి క్రమబద్ధంగా పర్యవేక్షించి స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ముఖ్యంగా తాసిల్దార్ లు సంబంధిత సూపర్వైజర్లు, బిఎల్వోలు బూత్ స్థాయిలో రాజకీయ పార్టీల ఏజెంట్ల ప్రతినిధుల సహకారం తీసుకొని ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేలా చూడాలని అన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ పరిధిలోని బి ఎల్ వో లు వాళ్ళతో సమన్వయం పెంచుకొని మ్యాపింగ్ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించేందుకు ముందుకు వచ్చేలా సంబంధిత తాసిల్దార్ లు చూడాలని, ఈ కార్యక్రమంలో మణుగూరు తాసిల్దార్ అద్దంకి నరేష్ , బిఎల్వోలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, మే 01:**

పినపాక మ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం మణుగూరు క్యాంపు కార్యాలయంలో ఇటీవల విడుదలైన టెన్త్ ఫలితాలో అత్యుత్తమ మార్కులు సాధించిన మండలంలోని గుట్టమల్లారం గ్రామంలోని శ్రీవిజ్ఞాన్ స్కూల్ విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షల్లో 578 మార్కులు సాధించిన వాసం కార్తీక్ ప్రత్యేకంగా అభినందించి మండల స్థాయి విజయంతో ఆగిపోకుండా భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలో ప్రధమ స్థానం సాధించి తల్లిదండ్రులకు, మణుగూరు పట్టణానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. అదేవిధంగా 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సప్పిడి సాంబశివరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, సీనియర్ నాయకులు సామ శ్రీనివాసరెడ్డి, గుట్టమల్లారం సర్పంచ్ కారం పూజిత, లంకమల్లారం సర్పంచ్ పూనెం రమేష్, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, ఉపాధ్యాయులు సత్యం, శ్రీరాములు, ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 01:**



మొండికుంట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బిల్డింగ్ వర్కర్స్ అడ్డా వద్ద మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షులు దారపు శ్రీను పతాకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి కమటం వెంకటేశ్వరరావు హాజరయ్యారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు దారపు శ్రీను మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం,వారి కష్టానికి తగిన గుర్తింపు కోసం, ప్రతిఫలం కోసం జరుపుకునే గొప్ప రోజు ఈ మేడే అని, సమాజ అభివృద్ధిలో వెలకట్టలేని కార్మికుల పాత్రకు వారి శ్రమకు సరైన గౌరవం ఇవ్వటం మెరుగైన పని పరిస్థితులను కల్పించడం ఈ మేడే ప్రధాన ఉద్దేశమని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి సర్వ కృష్ణ, ఉపాధ్యక్షులు కళ్లెం శ్రీనివాసరెడ్డి,కోశాధికారి బొడ్డు రామాచారి, వీపురి శీను,దేవరపు దేవేంద్రం,పురమ సతీష్,ఉపేంద్ర చారి,తదితరులు పాల్గొన్నారు..

# అట్టహాసంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ జన్మదిన వేడుకలు



ఇల్లందు, మే 01, (ప్రభాతవార్త):

ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు, ఇంఛార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ జన్మదిన వేడుకలు భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసి, తొలి మహిళా ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించి ఐదేళ్ల పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకురాలిగా హరిప్రియ నాయక్ సేవలను పార్టీ నాయకులు కొనియాడారు. నియోజకవర్గంలో అసాధ్యం అనుకున్న పలు పనులను సుసాధ్యం చేసి ప్రజలకు సంక్షేమ పాలన అందించారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ, మండల పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నియోజకవర్గ కార్యాలయంలో కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులు హరిప్రియ నాయక్‌ను సత్కరించి, పూల బొకేలు అందజేసి, కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే కేసీఆర్ ఆశీస్సులతో మరోసారి ఇల్లందు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టి ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మహిళా, యువజన, టౌన్, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై మేడే స్ఫూర్తితో ఉద్యమిద్దాం

ఇల్లందు అర్బన్, మే 1, (ప్రభాతవార్త):







అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) ఇల్లందు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని 12 కేంద్రాల్లో మేడే జెండాలు ఎగురవేశారు.మున్సిపల్ కార్యాలయం, జీసీసీ, గోదాం, వాటర్ సప్లై విభాగం, వ్యవసాయ మార్కెట్, ప్రభుత్వ ఆసుపత్రి, జెకె బస్ స్టాప్, జెకె సివిల్ ఆఫీస్, సోలార్ ప్లాంట్, డీఆర్వీ బిల్డింగ్, ఎస్ పిసి, సబ్ జైల్ వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు.జీసీసీ హమాలి కార్మికుల మేడే జెండాను మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య ఆవిష్కరించగా, ఎల్లన్న విజ్ఞాన భవనంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి జెండా ఎగురవేశారు.అనంతరం ఏరియా అధ్యక్షుడు పాయం వెంకన్న అధ్యక్షతన జరిగిన సభలో గుమ్మడి నరసయ్య, షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో 8 గంటల పనిదినం, పనికి తగిన వేతనాల కోసం కార్మికులు చేసిన పోరాటమే మేడేకు ఆద్యంతమని తెలిపారు. కార్మిక నాయకుల త్యాగఫలితంగానే నేడు ప్రపంచవ్యాప్తంగా 8 గంటల పనిదినం అమలులో ఉందన్నారు.ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను దెబ్బతీస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని, ఇది కార్మికుల శ్రమను కార్పొరేట్లకు అనుకూలంగా మార్చే చర్య అని విమర్శించారు. బ్రిటీష్ పాలనలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం అన్యాయమన్నారు.అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో యుద్ధాల ప్రభావం వల్ల దేశంలో గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి, పేద మరియు మధ్యతరగతి ప్రజలపై, ముఖ్యంగా కార్మికులపై భారాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల పరిరక్షణ కోసం, యుద్ధాలకు వ్యతిరేకంగా, శ్రమదోపిడికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నాలుగు లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు పోరాటం కొనసాగించాలని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఎన్నికల హామీ మేరకు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయవద్దని కోరారు.అనంతరం కార్యాలయం నుండి భగత్ సింగ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి కార్యక్రమాన్ని ముగించారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వీరన్న, పిల్లి మల్లేష్, కొత్తపల్లి రఘు, బొల్ల సీతారాములు, బొల్లి రవి, దుర్గా మహేష్, సదా భారతి, ఉమా, రాజమ్మ, స్వప్న, రూప్సీ, కృష్ణవేణి, దుర్గా బాబూరావు, లింగమూర్తి, రాజేష్, మహేష్, వెంకటేష్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**నైపుణ్యాభివృద్ధితోనే ఉపాధి అవకాశాలు**

**టామ్‌కామ్, ఏటీసీ సేవలను వినియోగించాలి**

**మే డే వేడుకల్లో అదనపు కలెక్టర్**




ఖమ్మం మే 1 (ప్రభాతవార్త):

కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన మే డే వేడుకల్లో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు భావజాలానికి నిలయంగా ఉండి అనేక మంది నాయకులను అందించిందని తెలిపారు. తమ హక్కుల కోసం పోరాడటం కమ్యూనిస్టు భావజాలం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కార్మిక రంగంలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉన్నప్పటికీ, కార్మిక సంఘాలలో వారు చురుకుగా పాల్గొనడం పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరికీ కార్మిక చట్టాల ప్రకారం హక్కులు ఉంటాయని చెప్పారు. స్వాతంత్ర్యం తర్వాత గత 80 ఏళ్లలో కార్మికుల జీవన ప్రమాణాల్లో గణనీయమైన మార్పులు వచ్చాయని, పేదరికాన్ని తగ్గించడంలో విద్య కీలక పాత్ర పోషించిందన్నారు. కుల, మత, ఆర్థిక భేదాలు లేకుండా అనేక మంది విద్య ద్వారా ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు.ప్రస్తుతం కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలులో ఉన్నాయని, ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలో కార్మికులకు మెరుగైన సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని విధానం కచ్చితంగా అమలు కావాలని, పని సమయం తర్వాత ఉద్యోగులను ఇబ్బంది పెట్టకూడదని, ఎవరి శ్రమనూ దోపిడీ చేయరాదని అన్నారు.ఇటీవలి కాలంలో మానవ శ్రమ విలువ తగ్గుతున్నదని, ఈ పరిస్థితి మారాలని సూచించారు. మనిషిని మనిషిగా గౌరవించినప్పుడు ప్రత్యేక కార్మిక చట్టాల అవసరం తగ్గుతుందని, "పని దైవం" అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరించాలని చెప్పారు.కార్మిక సంక్షేమ పథకాలు కచ్చితంగా అమలు కావాలని, అనర్హులకు లబ్ధి అందకుండా చూడాలని, ప్రజల సొమ్మును సమర్థవంతంగా వినియోగించాలని అధికారులకు సూచించారు.విదేశీ ఉపాధి కోసం టామ్‌కామ్ ద్వారా భాషా శిక్షణ, స్థానిక నిబంధనలు, అవసరమైన నైపుణ్యాలు అందించి, కార్మికులకు రక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లా నిరుద్యోగ యువత జాబ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం నైపుణ్యాలు ఉన్నవారికి ఎక్కువ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, ఆధునిక అవసరాలకు అనుగుణంగా శిక్షణ అందించేందుకు ఏటీసీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులు టామ్‌కామ్, ఏటీసీ, డీఈఈటీ సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.గత ఏడాదిలో కార్మిక శాఖ పలు కార్యక్రమాల ద్వారా 7,498 మంది కార్మికులకు రూ.35 కోట్లు 38 లక్షల విలువైన సహాయం అందించిందని వెల్లడించారు.అనంతరం 202526 సంవత్సరానికి సంబంధించిన కార్మిక శాఖ విజయాల పుస్తకాన్ని అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప కార్మిక శాఖ కమిషనర్ కె. విజయభాస్కర రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన అధికారి యన్. మాధవి, సంబంధిత అధికారులు, వివిధ శాఖల అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# కొత్తా సీతారాములుకు శ్రామిక శక్తి అవార్డు

ఖమ్మం టౌన్,(ప్రభాతవార్త),మే 01:



కార్మిక దినోత్సవం సందర్భంగా సుహృద్భావ పారిశ్రామిక సంబంధాలు ,కార్మిక సంక్షేమమునకు విశేష కృషి కృషి వచ్చినందుకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన శ్రామిక అవార్డును జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు అందుకున్నారు. హైదరాబాదులో రవీంద్ర భారతిలో కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త సీతారాములు కు జిల్లా కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు మతిన్ భాయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కార్మిక విజయానికి సంకేతం మేడే

**సిపిఎం పార్టీ తరపున 25, 40 డివిజన్లో ఘనంగా మేడే ఉత్సవాలు**

ప్రభాతవార్త గాంధీ చౌక్ మే 1: కార్మికులపై సాగించిన ఐక్య



పోరాటాలతో దక్కిన ఫలితానికి మేడే ప్రతి రూపమని సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి ఎస్.కె నాగుల మీరా కొనియాడారు ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో స్థానిక 41 డివిజన్ తుమ్మలగడ్డ ఏరియాలోని, 25వ డివిజన్ రిక్కా బజార్ సెంటర్లో మే డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేడే ఉత్సవంలో భాగంగా సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి ఎస్ కె నాగుల మీరా చేతులు మీదుగా సిపిఎం జెండాను ఎగరవేశారు. తొలత సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జబ్బార్ కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ కార్మికులు ఏళ్ల తరపున పోరాడు సాధించుకున్న 44 చట్టాలను మోడీ ప్రభుత్వం తొలగించి తీరని ద్రోహం చేసిందని విమర్శించారు. మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలు సాగించి బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని, హక్కుల పునరుద్ధరణ కోసం మేడేస్ఫూర్తితో అందరం కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మేడే దినోత్సవాన్ని పురస్కరించుకొని 25వ డివిజన్లో కూడా రిక్కా బ బజార్ సెంటర్లో వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ పంజాకు లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా సిపిఎం పార్టీ జెండాని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి రచయిత నాదెండ్ల శ్రీను, ఖమ్మం నగర సిపిఎం పార్టీ కమిటీ సభ్యులు షేక్ బేగం, కూరపాటి శ్రీనివాస్, సిబిటియు వన్ టౌన్ కన్వీనర్ పుట్టా రవి, ఐద్వా డివిజన్ మహిళా అధ్యక్షురాలు భాగం అజిత, డి వై ఎఫ్ ఐ ఖమ్మం డివిజన్ కార్యదర్శి రావులపాటి నాగరాజు, 40 వ డివిజన్ కార్యదర్శి కూరపాటి సతీష్, 41 వ డివిజన్ కార్యదర్శి షేక్ బాషా, 25వ డివిజన్ కార్యదర్శి నాగిశెట్టి యాదగిరి, వన్ టౌన్ కమిటీ సభ్యులు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## దురాక్రమణ యుద్ధ భారాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కై ఉద్యమిద్దాం

**మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము పిలుపు**

*దమ్మపేట, మే 1 (ప్రభాతవార్త):*
దురాక్రమణ యుద్ధ భారాలకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కై ఉద్యమిద్దామని సిపిఐ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము పిలుపునిచ్చారు. శుక్రవారం 140 మే డే సందర్భంగా దమ్మపేట మండలంలోని లింగాలపల్లి, గొర్రెగుట్ట, గండుగలపల్లి, ముత్తయి



గూడెం, జమేదారు బంజర్, గురవాయిగూడెం, పార్కలగండి, చిల్లగుంపు, పాకలగూడెం, కొత్తూరు, జగ్గారం, బాలరాజుగూడెం, దమ్మపేట లోని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ కార్యాలయాలలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, టి యు సి ఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిపారు. ఈ క్రమంలో అమర్లపూడి రాము మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో జరుగుతున్న దురాక్రమణ యుద్ధ భారాలకు వ్యతిరేకంగా, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్స్ రద్దు కై ఉద్యమిద్దామని అన్నారు. 1886 లో చికాగో నగరం లో కార్మిక హక్కులకై పోరాడుతూ 8 గంటల పని దినం అమలు చేయాలని, పనికి తగిన వేతనం ఇవ్వాలని, పని స్థలాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, పెట్టుబడిదారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన రోజే మేడే అని అన్నారు. ఆ పోరాట అమరవీరుల అమరత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని నేడు కార్మిక వర్గంపై ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న పని భారానికి, పని గంటల పెంపుకి, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తోడం దుర్గమ్మ, పండూరి వీరబాబు, ఊకే అప్పారావు, వాడే గిరి, తామ రాముడు, కాకా వెంకటేష్, తెల్లం నాగరాజు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా పానుగంటి రాంబాబు

*దమ్మపేట, మే 1 (ప్రభాతవార్త):*
దమ్మపేట మండల గౌడ సంక్షేమ సంఘ మండల అధ్యక్షునిగా పానుగంటి రాంబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం గౌడ సంక్షేమ సంఘ కార్యాలయంలో సంఘ దమ్మపేట నూతన కార్యవర్గం ఎన్నిక



జరిగింది. అధ్యక్షులుగా పానుగంటి రాంబాబును, గౌరవ అధ్యక్షులుగా నాయుడు బాబురావును, ఉపాధ్యక్షులుగా మిడత లక్ష్మీనారాయణ, నంగేడ్ల ఫణి, కార్యదర్శిగా యార్లగడ్డ కొండలరావు, కోశాధికారిగా సింహాద్రి సాయి, కార్యవర్గ సభ్యులుగా యార్లగడ్డ హరిబాబు, రాజులపాటి సుబ్బారావు, పానుగంటి మనోజ్, పానుగంటి భార్గవ్, మయూరి శ్రీకాంత్‌లను ఎన్ను కున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ పెద్దలు, సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశా నికి సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు హాజరు కావాలి

*కామేపల్లి, మే 1 (ప్రభాతవార్త):*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా పాల న ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై శనివారం ఉదయం 9:30 గంటలకు ఇల్లందు పట్టణంలోని ఎస్ ఎస్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్యే కోరం కనకయ్య అధ్యక్షతన నియోజకవర్గ స్థాయిలో ప్రత్యేక సమావేశం జరుగుతుందని కామేపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ ఎంవి మధుసూదన్, ఎంపీడీ వో జి.రవీందర్ శుక్రవారం తెలిపారు.ఈ సమావేశానికి మండల పరిధిలోని సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు, ఇతర ప్రజా ప్రతినిధులు విధిగా హాజరు కావాలని కోరా రు.అదే విధంగా అన్ని శాఖల మండల స్థాయి అధికారులు సమగ్ర సమాచారంతో పాటు ప్రగతి నివేదికలతో విధిగా హాజరు కావాలని వారు కోరారు.

## గుర్రం వెంకటేశ్వరరావు మరణం బాధాకరం

**సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు ఆవేదన**

*తల్లాడ, మే 01, ప్రభాతవార్త*





తల్లాడ సొసైటి చైర్మన్‌గా పనిచేసి అకాల మరణం పొందిన గుర్రం వెంకటేశ్వరరావు తమ నుండి దూరమై ఐదు సంవత్సరాలు కావస్తున్నా తమ కుటుంబ సభ్యుల మధ్య ఉన్నట్లుందని పినపాక సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జరిగిన ఆయన ఐదవ వర్ధంతి సందర్భంగా పినపాకలో తమ కుటుంబ సభ్యులైన జిల్లా కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధా కిషోర్‌తో పాటు కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలతో ఎంతో అప్యాయంగా ఉండే తన తండ్రి వెంకటేశ్వరరావు సొసైటి ఎన్నికల ద్వారా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి, సమర్ధవంతంగా చైర్మన్ పదవి పూర్తి చేశారని గుర్తు చేస్తూ ఆయన బ్రతికున్నట్లైతే తాను సర్పంచ్‌గా గెలుపొందడం పట్ల సంతోషం వ్యక్తం చేసేవారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన తండ్రి స్మరకార్థం భవిష్యత్తులో పేదలకు స్వచ్ఛందంగా సోదరుడితో కలిసి సేవా కార్యక్రమాలను చేయడం జరుగుతుందని తెలిపారు.

## తల్లాడలో ఘనంగా మే డే వేడుకలు

*తల్లాడ, మే 01, ప్రభాతవార్త*
తల్లాడ మండలంలో ఘనంగా మే డే వేడుకలను కార్మికులు ఘనంగా జరుపుకున్నారు. ఐఎఫ్‌టియూ ఆధ్వర్యంలో కార్మికులు ర్యాలీ నిర్వహించి




నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకే మే డే ఉత్సవాన్ని పురస్కరించుకుని ఆందోళనకు సిద్ధమ వ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నరేష్, ఐనాల రామలింగేశ్వరరావు, డి. శ్రీనివాసరావు, ఎస్‌కె. లాల్‌మియాలు కార్మికులనుద్దేశించి మాట్లాడుతూ 1886 నాటి చికాగో ఉద్యమాల ప్రస్తావనను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పఠాన్ నాగుల్‌మీరా, సైదులు, సీతారామిరెడ్డి, తమ్మిశెట్టి శ్రీనివాసరావు, దారావతు రమణ, గుండ్ల రాఘవ, వెంకన్న పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ

*తల్లాడ, మే 01, ప్రభాతవార్త*
మండల పరిధిలోని గొల్లగూడెం, కృష్ణాపురం గ్రామపంచాయితీ సర్పంచ్ కోదూరు ఉమాదేవి వీరకృష్ణ ఆర్థిక సహాయంతో శుక్రవారం ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోదూరి వీరకృష్ణ, గ్రామ సెక్రటరీ కవిత, ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహారావు, ఇలాసారపు వెంకటేశ్వర్లు, బొడ్డు శ్రీను, గొల్లమందల సింహాద్రి, కోదూరు సత్యనారాయణ, గుండ్ల బాలకృష్ణ, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, ఇస్నేపల్లి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.






## సిపిఐ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

*అశ్వారావుపేట అర్బన్, మే 1 (ప్రభాతవార్త):*



సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేట లో శుక్రవారం మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ క్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం స్థానిక సయ్యద్ మియాజాని భవన్ లో పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ కార్మికుల, శ్రామజీవుల హక్కుల సాధనకై నిరంతరం పోరాటం చేయాలని, 141 సంవత్సరాల క్రితం చికాగోలో ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. భారతదేశంలో శతాబ్దాలుగా కార్మికుల, కర్షకుల, బడుగు బలహీనవర్గాల హక్కుల కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు చేస్తూ వస్తున్నామని, వారి హక్కులను కాపాడడానికి మరిన్ని ఉద్యమాలు చేస్తూ ముందుకు నడుస్తామని ఆయన అన్నారు. అమరజీవి కామ్రేడ్ మియా జానీ స్థూపం వద్ద సిపిఐ జిల్లా సమితి సభ్యులు గన్నిన రామకృష్ణ సిపిఐ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, ఏఐటియుసి నాయకులు పఠాన్ జలాల్ ,అబ్బాస్, చెన్నారావు, దూలం పోసియ్య మరియు సిపిఐ నాయకులు కార్యకర్తలు, ఏఐటియుసి,ప్రజా సంఘాల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అచ్యుతాపురంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

*అశ్వారావుపేట రూరల్, మే 1 (ప్రభాతవార్త):*



స్థానిక వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల డీన్ హేమంత్‌కుమార్ ఆధ్వర్యంలో రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. పామాయిల్ సాగుకు సంబంధించి రైతుల నుండి వచ్చిన సందేహాలను శాస్త్రవేత్తలు నివ త్తి చేశారు. ఉద్యాన పంటల్లో ఎరువుల యాజమాన్యంపై, అధిక యూరియా వాడకుండా తగ్గించుకోవాలని, సాగు ఖర్చులు తగ్గించుకోవాలని, అవసరం మేరకే రసాయనాలు వాడాలని, పంట మార్పిడి విధానం పాటించాలని, మార్కెట్‌లో ఉన్న వరి డిమాండ్ రకాన్ని సాగు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఐవి శ్రీనివాస్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పి శ్రీనివాసరావు, సర్పంచ్ పోలయ్య, వెటర్నరీ, హార్టికల్చర్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ చట్టాలను నిర్వీర్యం చేసిన కేంద్రం

**కారేపల్లి: మే 1 ప్రభాత వార్త**

ఎన్నో పోరాటాలు చేసి కార్మికుల సాధించుకున్న లేబర్ చట్టాలను కేంద్రం నిర్వీర్యం చేసిందని ఏఐటీయూసీ నేతలు అన్నారుఅంతర్జాతీయ కార్మిక దినం మేడే ఉత్సవాలు సింగరేణి మండలం మాదారం డోలమైట్ మైన్ యందు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శుక్రవారంనిర్వహించారు .ఈ సందర్భంగా ఏఐటీయూసీ నేతలు మాట్లాడుతూ అమెరికా దేశం చికాగో నగరంలో కార్మికులు చిందించిన రక్తంతో ఎరిపెక్కిన ఎర్రజెండాలు చేత పట్టుకొని ప్రపంచవ్యాపితంగా కార్మికులు ఏకమై పోరాడి 8 గంటల చట్టాలను కనీస వేతనాలను ఇతర మోలిక చట్టాలను సాధించారని ఆయన గుర్తు చేశారు. ఆనాటి పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రధానమంత్రి నాలుగు కోడ్లను తెచ్చి వాటిని నిర్వీర్యం చేశారని ఆయన విమర్శించారు. కార్మిక చట్టాలను సాధించు కోవడానికి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసేవరకు ఏఐటియుసి భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మేడే దినాన్ని పోరాటాల దినంగా దేశవ్యాప్తంగాకార్మిక వర్గం నిర్వహించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కొల్లి వీరయ్య బి వీరు కె శివాజీ శివ లాల్ బాలాజీ అజీజ్ చంద్రు జంపన్న ప్రసాద్ గోపాలరావు నాగేశ్వరరావు మండల కార్యదర్శి పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



# ఏన్కూరులో ఘనంగా మేడే వేడుకలు.

**ఏన్కూరు,మే 01, ప్రభాత వార్త :**

ఏన్కూరు మండలంలో ప్రపంచ కార్మిక దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలు కార్మి క సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కర ణలు చేసి కార్మికుల ఐక్యత..వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.మం డ లంలో సిపి ఐ..సిపిఎం..సిపిఐ(ఎమ్ ఎల్ )..న్యూ డెమోక్రసీ అనుబంధ సంఘాలు అయినట్నువటి.. ఏఐటీయు సీ..సిఐటియు..ఐఎన్ టీయుసీ తదితర యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో దిమ్మల వద్ద జెండా ఆవిష్కరణలు చే శారు.ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ..మనిషిని మనిషిగా బ్రతుకు నివ్వండి అంటూ..ఎలుగె త్తి చాటి బానిస బతుకులకు చరమగీతం పాడిన మేడేను కార్మికులు స్ఫూర్తిగా తీసుకొని..భవిష్యత్తు ఉద్యమాలకు బాటలు వేసుకోవాలన్నారు.కార్మిక చట్టాల అమలుకై 1886 లో మే ఒకటో తేదీన అమెరికాలోని చికాగో నగరంలో 1 6 గంటలు పని వేళకు వ్యతిరేకంగా శ్రమదోపిడి పై పోరాటం చేసి పని భారం తగ్గించుకునేందుకు న్యాయ పోరాటం చేస్తున్న సందర్భంగా కార్మికులపై కత్తి కట్టిన ఆప్రాంత పోలీసులు ఆరుగురు కార్మికుల ప్రాణాలు బలి తీసుకున్నార న్నారు.ఉద్యమాన్ని నీరు గార్చేందుకు జరిగిన ఈ పోరాటంలో కాల్పులకు భయపడి భయభ్రాంతులకు గురైన ఉ ద్యమకారులు..ఉరుకులు..పరుగులతో ఉద్యమాన్ని వీడే ప్రయత్నం చేస్తున్న సందర్భంలో రక్తపు మడుగులో చావు తో పోరాడుతున్న ఓ కార్మికుడు నెత్తుడితో తడిసిన చొక్కాని చీల్చి..కార్మికులారా పారిపోకండి..పోరాడితే పోయేది ఏమీ లేదు..బానిస సంకెళ్ల తప్ప..అంటూ ఉద్యమానికి ఊపిరులు ఊది యాజమాన్యం మెడలు వంచి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నారన్నారు.ఇంతటి మహోన్నత స్ఫూర్తి కలిగిన మేడే చరిత్ర ప్రతి కార్మికుడు గు ర్తు చేసుకోవాలన్నారు.కార్మికుల పోరాటాలలో మంచి పుట్టిందే మేడే..సర్వసంపదలు సృష్టించేది శ్రామిక వర్గం.శ్రమ జీవులు ప్రపంచ వ్యాప్తముగా తమ సత్తా ఏమిటో చాటారన్నారు.8 గంటల పని హక్కుల కోసం ఆనాటి ప్రభుత్వా లు మెడలు వంచి పని గంటల హక్కు సాధించిందన్నారు.మే 01వ తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవం జరుపుకుంటు న్నారని అన్నారు.కార్మికులారా ఐక్యత వర్ధిల్లాలని..కార్మికుల హక్కుల కోసం ప్రతి ఒక్కరూ పోరాటం నిర్వహించాల ని అన్నారు.కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలను గద్దె దింపేందుకు ప్రతి కార్మికుడు ముందుకు రావా లని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జాగర్లమూడి రంజిత్ కుమార్,వేల్పుల రాములు లెనిన్,అత్తులూరి కోటాచారి,దొంతబోయిన నాగేశ్వరరావు,తెప్పల సత్యం,మాదినేని వెంకన్న,భోగిబోయిన నాగేశ్వర రావు,మంకెన కృ ష్ణ, సైదా,సలీం,ఆనంద్, సీతారాములు, కూరాకుల కోటేశ్వరరావు,రమణ,రమేష్,యల్లయ్య, నరసింహారావు,రా జు,నల్లపాటి నరసింహారావు,ఆయా సంఘాల నాయకులు తదితరులు పా ల్గొన్నారు.



# హమాలీలతో కలసి మే డే వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

## కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ

**వైరా రూరల్, మే 1, ప్రభాతవార్త :**

బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వైరా మండలం, సిరిపురం గ్రామంలో హమాలీలతో కలిసి మే డే వేడుకల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా కార్మిక కుటుంబాలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తానను రెండు సార్లు ఖమ్మం ప్రజలు ఎంపీగా గెలిపించి పార్లమెంట్‌కు పంపిన సందర్భంలో కార్మికుల హక్కుల కోసం, సింగరేణి సమస్యలపై లోక్‌సభలో పలుమార్లు గళమెత్తినట్టు గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. కార్మికుల శ్రమతోనే దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. ప్రతి కార్మికుడి కష్టం దేశ అభివృద్ధికి పునాది అని చెప్పారు. కార్మికులకు సముచిత వేతనాలు, భద్రతా చర్యలు కల్పించడం అత్యంత అవసరమన్నారు. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు తీసుకురావాలని, కార్మికుల కుటుంబాల అభ్యున్నతికి విద్య, ఆరోగ్య రంగాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కార్మిక సంఘాలు ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధనకు కృషి చేయాలని సూచించారు. భవిష్యత్తులో కూడా కార్మికుల అభివృద్ధి కోసం అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి ప్రసాద్ రావు, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, నాయకులు కామినేని శ్రీనివాసరావు చుంచు విజయ్, అయోధ్య మేదరమెట్ల రాము, వెంకటయ్య, శ్రీనివాసరావుల తో పాటు గ్రామ పెద్దలు, కార్మిక సంఘాల ప్రతినిధులు, హమాలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నాం



# విద్యుత్ వారోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**వైరా టౌన్ మే 01 (ప్రభాతవార్త)**

భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం వైరా సబ్ స్టేషన్ లో వైరా టౌన్ మరియు వైరా రూరల్ సెక్షన్స్ లో పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందికి భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించడం జరిగింది .అదేవిధంగా విద్యుత్ వినియోగదారులకు, రైతులకు విద్యుత్ భద్రతా జాగ్రత్తలు మరియు విద్యుత్తును ఆదా చేసే కొన్ని సూచనలను తెలియజేసే వాల్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి కిరణ్ కుమార్ వైరా ఏడిఈ, మరియు వెంకట సాయి ఏ ఈ, సురేష్,నరేష్ సబ్ ఇంజనీర్స్ మరియు విద్యుత్ సిబ్బంది అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం పాల్గొన్నారు.






# ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలమును పరిశీలిస్తున్న నాయకులు అధికారులు

**వైరా టౌన్ మే 01 (ప్రభాతవార్త)**

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వైరా నియోజవర్గ స్థాయి సమావేశ సభను. ఈరోజు నిర్వహిస్తున్న సందర్భంగా కాంగ్రెస్ నాయకులు



అధికారులతో కలిసి పరిశీలిస్తున్న డిఎల్పిఓ జి.విజయలక్ష్మి ్మ, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు,వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి, వైరా ఎస్సై పుష్పాల రామారావు, జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ అధ్యక్షులు డాక్టర్ మురళి కృష్ణ, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, శీలం. చంద్రశేఖర్ రెడ్డి, ప మ్మీ అశోక్, దొడ్డ పుల్లయ్య, ఎంపీడీవో బానోత్ సక్రు, ఎమ్మార్వో సురేష్, వీరంశెట్టి సీతారాములు, మచ్చ బుజ్జి, తేలూరి వీరయ్య తదితరులతో కలిసి స్థలాన్ని పరిశీలించడం జరిగింది.

## బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

**వైరా టౌన్ మే 01 (ప్రభాతవార్త)**

కష్టపడి పనిచేసే ప్రతి కార్మికుడి త్యాగానికి, శ్రమకు గౌరవం తెలిపే పవిత్రమైన రోజు ఇది అని. మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల రవి టిఆర్ఎస్ కార్మిక విభాగం అని వెల్లడించారు అనంతరం జెండాను ఆవిష్కరించి వారు మాట్లాడుతూ.దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో గొప్పది.రైతు పొలం దున్నితేనే అన్నం వస్తుంది.కూలీ కష్టం చేస్తేనే భవనాలు నిర్మాణం అవుతాయి.ఉద్యోగి సేవ చేస్తేనే వ్యవస్థ సక్రమంగా నడుస్తుంది.అందుకే కార్మికుడు ఈ దేశానికి వెన్నెముక.కార్మికుల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు జరిగాయి.ఎనిమిది గంటల పని విధానం, సరైన వేతనాలు, భద్రత వంటి హక్కులు పోరాటాల ద్వారానే సాధించబడ్డాయి.అలాంటి మహనీయుల త్యాగాలను ఈ రోజు మనం గుర్తు చేసుకోవాలి.ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం ఎల్లప్పుడూ కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి.యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలి, పేద ప్రజలకు న్యాయం జరగాలి.మన సమాజంలో శ్రమకు గౌరవం పెరిగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.ఈ మే డే సందర్భంగా ప్రతి కార్మికునికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూకష్టజీవులందరికీ మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలు కలగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు, మాజీ మండల టౌన్ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, అప్పం సురేష్, వైరా మున్సిపల్ కౌన్సిలర్ చిలక చిన్న కోటయ్య, టిఆర్ఎస్ నాయకుడు మాదినేని దుర్గాప్రసాద్,తిరుపతి శీను,మాజీ టౌన్ అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరరావు, కామినేని శ్రీనివాసరావు, పనితీ శాంతయ్య, వజినేపల్లి చక్రవర్తి ,వేముల శివకృష్ణ ,వెంకటనారాయణ, నిమ్మ తోట రాము, వల్లెపు రాము, బత్తులరాజు, పుల్లూరు నాగేశ్వరరావు, ఓర్స్ రవి, సింగవరపు నరేష్ బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుల కష్టసుఖాల్లో ప్రభుత్వం పాలు పంచుకుంటుంది...

## మేడే వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట...

సత్తుపల్లి మే 1 ప్రభాతవార్త



ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని, మండలంలోని మారుమూల గ్రామాల్లోని వాడవాడల పలు రాజకీయ పార్టీలకు చెందిన పార్టీ అనుబంధకార్మిక సంఘాల నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం కార్మిక జండాలను ఎగరవేసిసంబరాలుజరుపుకున్నారు. ఈ కార్మికుల మేడే వేడుకల్లో పలుచోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు హాజరై కార్మిక జెండాలు ఎగరవేసి అమరులైన కార్మిక నేతల యొక్క విశేషాలను ఆమె వివరించారు. సత్తుపల్లి సింగరేణి ఏరియాలోని కిష్టారం ఓసిలో మహాలక్షి ్మ క్యాంపులో సింగరేణి ఓబి కార్మికులతో కలిసి ఎమ్మెల్యే మే డే కార్మికుల జెండా ఆవిష్కరించారు. ఏం




సూర్ రోడ్ లో తాపీ వర్కర్స్ యూనియన్, ఆధ్వర్యంలో, మున్సిపాలిటీ ద్వారా ఏం సూర్ రోడ్ తాపీ వర్కర్స్ యూనియన్భవనఆధునికరణ కోసం రూ 3,50,000 నిధులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల కష్టసుఖాల్లో, ఆరోగ్య భద్రత విషయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడుతోడుగాఉంటుందని ఆమె అన్నారుఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రిహానా కమలపాషా, ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ప్రాజెక్టు అధికారి సునీల్ వర్మ, కిష్టారం గ్రామ సర్పంచ్ నరకళ్ళ రాజేశ్వరి అప్పారావు, మహాలక్షి ్మ క్యాంప్ యాజమాన్యం, కిష్టారం ఓ బీ కార్మికులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదే చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, ఎండి కమల్ పాష,కౌన్సిలర్స్ తోట సుజల రాణి, కర్నాటి విజయలక్షి ్మ, షేక్ నసిమా, మట్ట ప్రసాద్,మందపాటి ప్రభాకర్ రెడ్డి,హకీమ్,విరివాడ అపర్ణ భూషణం, జగన్నాథం శ్రీను, పర్సా మానస రాము, ఎన్సిసిఅధ్యక్షులు అలవాలా కరుణాకర్, తాపీ వర్కర్స్ యూనియన్,పట్టణమండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మహిళలుప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీయూసీ నేత రజాక్ కుమారుని వివాహ వేడుకల్లో యూనియన్ నేతలు...

సత్తుపల్లి మే1 ప్రభాతవా

కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు రజాక్ తనయుడు వివాహ వేడుకలు శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వివాహ వేడుకలకు సత్తుపల్లి సింగరేణి ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరావు నేతృత్వంలో పలువురు సంఘ నేతలు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ మహోత్సవంలో ఐఎన్టియుసి నాయకులు పొట్టి కిరణ్, సీతారామరాజు,



బాలాజీ, నాగేష్మురళీకృష్ణ, శ్రీధర్, అఫ్రోజ్, రాజశేఖర్, సురేందర్, మున్వర్ ఖాన్, అశోక్, రాకేష్ మండల్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఘనంగా మేడే ఉత్సవాలు...

సత్తుపల్లి మే 1 ప్రభాతవార్త



ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు సందర్భంగా సత్తుపల్లి సింగరేణి ఏరియా లోని జలగంవెంగళరావు ఓపెన్ కాస్ట్, జే వి ఆర్ సి హెచ్ పి, కిష్టారం ఓపెన్ కాస్ట్ గన్లలో శుక్రవారం 141 వ మేడే దినోత్సవం వేడుకలు సత్తుపల్లి ఏరియా ఏఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లిఏరియాఏఐటియుసి, పట్టణ సిపిఐ నాయకులు సమక్షంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ అధ్యక్షతన పిట్ కార్యదర్శి నరసింహా రావు ఆధ్వర్యంలో జరుపుకోవడం జరిగినది. ముందుగా



సీనియర్ ఉద్యోగి అయిన రామ్మూర్తి చే జేవిఆర్ఓసి గేటు దగ్గర మేడే జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఏఐటియుసి జిల్లా వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ, మండల కార్యదర్శి యోబు, ఏఐటియుసి అసిస్టెంట్ సెక్రటరీ ఉపేంద్ర చారి , భరత్ శ్రీనివాస్, కంచ శ్రీనివాస్, రాంబాబు, మహేష ,సుధాకర్, భాష, భాస్కర్ లాల్ ,క్రాంతి కుమార్, ప్రవీణ్ ,నాగేశ్వరరావు, శ్రావణ్, తిరుపతి ,భాస్కర్, మోహన్ రావు, ప్రసాద్ రెడ్డి, కిష్టారం ఓసి లో కిషోర్, భరణి, నాగేశ్వరరావు ,యాదయ్య, సిహెచ్పిలో ప్రసాద్ ,శ్రీనివాస్, అజయ్, సిపిఐ పట్టణ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్పై ప్రభుత్వం 25 రాయితీ...

## మూడు నెలలు గడువుఇచ్చిన ప్రభుత్వం...

**సత్తుపల్లి మే 1 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్లాట్ల యజమానులకు శుభవార్త చెప్పింది. పెండింగ్ లో ఉన్న లేఅవుట్ పథకం (ఎల్ఆర్ఎస్) ఫీజుల చెల్లింపు పై ప్రభుత్వం 25 భారీ రాయితీ కల్పించిందని ఈ అవకాశం ప్రభుత్వం ఏప్రియల్29వ తేదీన ఆదేశాలు జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ కే నరసింహం శుక్రవారం పత్రికలకు తెలిపారు. మున్సిపల్ పరిపాలన పట్టణ అభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జేవేష్ రంజన్ ఈ మేరకు జీవో 131 విడుదల చేస్తూ ఎల్ఆర్ఎస్ 2020 కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్లాట్ యజమానులకు ఈ అవకాశం కల్పించిందని కమిషనర్ తెలిపారు. మే ఒకటో తేదీ నుంచి జూలై 31వ తేదీ వరకు మూడు నెలల కాలంలో ఫీజు చెల్లించిన వారికి మాత్రమే ఈ రాయితీ వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసిందని కమిషనర్ తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో వేల సంఖ్యలో ఉన్న ప్లాట్ల యజమానులకు ఆర్థిక భారం నుండి ఊరట కల్పించినట్లు అయింది. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్లాట్ల యజమానులు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని తమ ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కే నరసింహం కోరుతున్నారు.

# మే డే శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మోహన్

కల్లూరు, మే 01, ప్రభాతవా



మన పట్టణాన్ని పరిశుభ్రం గా ఉంచే కార్మిక లోకానికి సలాం అంటూ మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండనక వాననక సేవలు అందించే కల్లూరు మున్సిపల్ పారిశుధ్య, వాటర్ వర్క్స్, ఎలక్ట్రికల్ సిబ్బందితో సహా ప్రతి ఒక్క కార్మికుడికి మే డే శుభాకాంక్షలు తెలియజేస్తూ మీ శ్రమ వల్లే కల్లూరు పట్టణం స్వచ్ఛంగా సుందరంగా ఉందని, మీ కృషి త్యాగం వెలకట్టలేనిది, మీ సంక్షేమానికి మా పాలకవర్గం ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.




# వేంసూరులో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు...

చికాగో నగర అమరవీరుల స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

నాలుగు లేబర్ కోడులకు వ్యతిరేకంగా పోరాటాలు సాగించాలి..

సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్.రంజాన్ బీ..

వేంసూర్,మే 1,ప్రభాతవార్త



వేంసూరు లో మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో మేడే వేడుకలు శుక్రవారం రోజు ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో జెండాను సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు షేక్.రంజాన్ బీ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో రంజాన్ బీ మాట్లాడుతూ,చికాగో నగర అమరవీరుల స్పూర్తితో ప్రజా ఉద్యమాలను విస్తృత పరచాల్సిన అవసరం ఉందని,కేంద్రంలో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక,రైతు వ్యతిరేక, ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని,ఆమె పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతుందని, ఆనాడు 140 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో జరిగిన ఎనిమిది గంటల పని దినం కోసం నేడు పాలకులు పనిగంటలు పెంచేందుకు ప్రయత్నం చేస్తున్నారని,ఈ ప్రయత్నాన్ని అడ్డుకుని పోరాడుకపోతే రాబోయే కాలంలో కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని, కార్మిక వర్గం చైతన్యమై పోరాటాలకు సిద్ధం కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల నాయకులు షేక్.లాల్ మహమ్మద్, ఎస్కె. హమీద్, ఆయిష, శ్రీను, నాగరాజు, వెంకటమ్మ, అంజమ్మ, సత్యవతి, ఇట్ట వెంకటేష్, మీరావలి, సలీమ, ఆధంబీ, అమీన్, అమాన్ పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమిద్దాం

మే డే వేడుకల్లో టీయుసిఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్

పెనుబల్లి, మే 01, ప్రభాతవా

భారతదేశ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చిందని పని గంటల పెంపు సమ్మె హక్కును కాలరాస్తూ అతి తక్కువ వేతనాలతో కార్మిక వర్గంలో పని చేస్తూ, భారతదేశ కార్మిక వర్గాన్ని మనం దోపిడీ చేయడానికి లేబర్ కోడ్స్ ద్వారా మార్పులు చేపట్టిందని దీనికి వ్యతిరేకంగా కార్మికులకు ఉద్యమించాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ ) జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ హాస్పటల్ శానిటైజర్ వర్కర్స్ ఆధ్వర్యంలో మే డే కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల పైన మరింత పని భారాన్ని పెంచుతూ ప్రశ్నించే హక్కును హక్కులకు నినదించే నిరసనలు తెలిపే హక్కును కాలరాస్తున్నదని మేడే స్ఫూర్తితో కార్మిక వర్గ ఐక్యతను చాటాలని, పోరాట వారసత్వాన్ని ముందు తీసుకెళ్లాలని, కార్మికుల జెండా ఎర్రజెండా ఔన్నత్యాన్ని చాటాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని నినదించారు. పనికి తగిన ప్రతిఫలంకే పోరాడాలని శ్రమదోభ క్రితం ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు కె పుల్లారావు, హాస్పిటల్ శానిటేషన్ వర్కర్స్ పాపారావు, రమేష్, కళ్యాణ్, మారేష్, లక్షి ్మ , కవిత, బేబీ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నేలకొండపల్లిలో మే డే వేడుకలు

*నేలకొండపల్లి, మే1 ప్రభాతవార్త:*

140వ మే డే పర్వదినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి నందు బిఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఎం పార్టీల అనుబంధ సంఘాలైన బిఆర్ఎస్ కార్మిక విభాగం, ఐ.ఎన్.టి.యు.సి, సిఐటియు ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తిరుమలాపురం గ్రామం వద్ద బిఆర్ఎస్ పార్టీ అనుబంధ బిఆర్టియు తెలంగాణ ఆటో యూనియన్ పతాకాన్ని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఎగరవేశారు. కార్మికులందరూ తమ హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల బిఆర్ఎస్ కార్యదర్శి యేన్నబోయిన శీను, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్, చెరువుమాదారం గ్రామ సర్పంచ్ అమరగాని యల్లయ్య, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, అనగాని నరసింహారావు, షేక్ హుస్సేన్, లింగం యలమంద కొండా కనక ప్రసాద్, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు. అలాగే, నేలకొండపల్లి లోని పీఎస్ఆర్ సెంటర్ నందు మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు గోపి ఉపేందర్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఐ.ఎన్.టి.యు.సి జెండాను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఎగరవేశారు. అలాగే, స్థానిక వ్యవసాయ మార్కెట్ వద్ద మార్కెట్ హమాలీలు ఏర్పాటు చేసిన జెండాను మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఎగురవేశారు. ఈ సందర్భంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జేరిపోతుల సత్యనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు లక్కం ఏడుకొండలు, పసుపులేటి ఉపేందర్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, షేక్. ఖాజామియా, కడియాల నరేష్, రాయపూడి రోహిత్, రెడ్డిమల్ల బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతేకాక, సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నేలకొండపల్లి నందు మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను నేలకొండపల్లి గ్రామ ఉపసర్పంచ్ మద్దినేని మహేశ్వరరావు ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, గండారపు రామారావు, శీను, వెంకటేశ్వర్లు, నాగరాజు, ఉపేందర్, వెంకన్న, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, సిఐటియు ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని వివిధ ప్రదేశాల్లో జరిగిన మేడే వేడుకల్లో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవీ రామిరెడ్డి జండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, మందడపు మురళీకృష్ణ, సామాల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. అంతేకాక, మండలం లోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్, బిఆర్ఎస్, సీపీఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో మేడే విడుదల ఘనంగా నిర్వహించారు.






## అమరుల స్ఫూర్తితో హక్కులకోసం పోరాడాలి..

### సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్

*కూసుమంచి, మే 1 (ప్రభాతవార్త) :*

కార్మికుల హక్కుల కోసం పోరాడి ప్రాణాలర్పించిన అమరుల స్ఫూర్తితో.. కార్మిక హక్కుల సాధనకై పోరాడాలని సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా..మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయంపై ఎర్రజెండాను సీనియర్ నాయకులు శీలం గురుమూర్తి ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ మాట్లాడుతూ..కార్మికుల పనిగంటలు తగ్గించుకోవడం కోసం, తన ప్రాణాలను సైతం లెక్కచేయక, ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులు పోరాటాలతో పని గంటలు తగ్గించుకొని, కార్మిక హక్కులను కాపాడుకోవడం కోసం ప్రాణాలు అర్పించిన అమరుల స్ఫూర్తిగా మనమందరం కార్మిక హక్కుల కోసం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాల రాస్తున్నాయని, వాటిని కార్మికులంతా ఐక్యతతో వ్యతిరేకించాలని, ముఖ్యంగా కేంద్రంలో తీసుకొచ్చిన నూతన లేబర్ చట్టాలు కార్మికులకు ఎంతో నష్టం చేసే విధంగా ఉన్నాయని ఆ చట్టాలను రద్దు చేసే వరకు వరకు అమరుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల కోసం నిరంతరం పాటలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మతరావు, డివిజన్ కమిటీ సభ్యులు యడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, మండల కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు, పార్టీ అభిమానులు, శాఖ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక హక్కులను హరిస్తున్న పాలకవర్గాల విధానాలు తిప్పి కొట్టాలి !

### తెట్టెలపాడు లో బిఆర్ఎస్ ఆధ్వర్యం లో ఘనంగా మేడే ఉత్సవాలు...

### బిఆర్ఎస్ నాయకులు బిల్లగిరి ధనుంజయ్ !

*తిరుమలాయపాలెం, మే 01 (ప్రభాత వార్త)*

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా తెట్టెలపాడు గ్రామంలో బిఆర్ఎస్, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి మేడే జెండాను గ్రామ సర్పంచ్ చిర్రా నర్సమ్మ ఆవిష్కరించారు . ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల్ నాయకులు బిల్లగిరి ధనుంజయ్ మాట్లాడుతూ, నేడు ప్రపంచ వ్యాప్తంగా కార్మిక హక్కులను అరిస్తున్న పాలకవర్గ విధానాలను కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించి తిప్పి కొట్టాలని ఆయన పేర్కొన్నారు. 140 సంవత్సరాల క్రితం ఇదే రోజున అంటే 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం, న్యాయమైన వేతనాల కోసం, రోజుకు 8పని గంటలు మాత్రమే ఉండాలని, ఏ మార్కెట్లో జరిగిన శాంతియుత నిరసన కార్యక్రమంలో పెట్టుబడిదారులు జరిపిన కాల్పులు, ఉరిశిక్షల రక్తపాతంలో ఎందరో కార్మికులు అమరవీరులయ్యారని, ఈ ఉద్యమ ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా కార్మికులు హక్కులను కొంతమేరకు సాధించుకోవడం జరిగిందని, చారిత్రక ఘట్టం జరిగిన ఈ రోజున మేడే జరుపుకోవడం కార్మికుల ఆనవాయితీగా వస్తుందని, ఈ సందర్భంగా కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల కష్టాన్ని గుర్తించడం, వారి సమస్యలపై అవగాహన కల్పించడం ఈరోజు యొక్క ముఖ్య ఉద్దేశమని, కానీ నేటికీ ప్రైవేట్ రంగాలైన ప్రైవేట్ విద్యాసంస్థలు, ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రైవేటు వస్త్ర దుకాణాలు, లాంటి తదితర ప్రైవేట్ సంస్థలలో పని చేసే కార్మికులకు శ్రమకు తగిన వేతనం రావడంలేదని, కార్పొరేట్ సంస్థలలో, పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రమదోపిడి జరుగుతున్నప్పటికీ, కార్మికుల హక్కులు పరిరక్షించాల్సిన లేబర్ అధికారులు చూసి చూడనట్లుగా ఉండడం దురదృష్టకరమని, ఇకనైనా ప్రభుత్వాలు కార్మికుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ మండల నాయకులు బిల్లగిరి ధనుంజయ్ గ్రామ సర్పంచ్ చిర్ర నర్సమ్మ ఉప సర్పంచ్ పంతంగి లక్ష్మీనారాయణ వార్డు సభ్యులు రెడ్డి మల్ల నరేందర్ ఎమ్మార్పీఎస్ నాయకులు పగిడిపల్లి బాబు తెలంగాణ ఉద్యమకారుడు గుంటి పుల్లయ్య ఉప్పలయ్య తోడేటి నాగరాజు తోర్రికొండ నాగేశ్వరరావు ఎర్ల ఉపేందర్ సోమనబోయిన రాజా వంగూరి విజయ ఈర్ల రామన్న బిల్లగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి విగ్రహాల ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

### పేద మహిళలకు, వికలాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ

*నేలకొండపల్లి మే1 ప్రభాతవార్త:*




ఆచార్లగుడెం గ్రామం నందు శ్రీ సీతారామచంద్ర స్వామి నూతన దేవాలయ నందుశుక్రవారం శ్రీసీతారామచంద్రస్వామి, లక్ష్మణ, శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పురోహితులు పంతంగి పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఐదు రోజుల నుంచి హోమ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేట్ వైస్ ప్రెసిడెంట్ రేగూరి హనుమంతరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రేగూరి వాసవి దంపతుల వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని వృద్ధులకు, వికలాంగులకు నిత్యావసర సరుకులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు పంపిణీ చేశారు.అలాగే, ఈ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న సన్నాయిమేళం వారికి, మైక్ సెట్, ఇతర కార్మికులకు, 15 మంది పురోహితులకు ఘనంగా సన్మానం చేశారు. అలాగే, నిత్యవసర సరుకులు, కూరగాయలు, పట్టు వస్త్రములు అందజేశారు. దాదాపు 70 వేల రూపాయల సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆచార్లగుడెం గ్రామ సర్పంచ్ కొల్లికపొంగు ఉప్పలమ్మ, దేవాలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు చిట్టా సైదిరెడ్డి, మాగం సైదులు, లిక్కి మల్లేశం, మారుతి నాగరాజు, మాగం వెంకన్న, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చౌటపల్లిలో కందాళ ప్రత్యేక పూజలు..

### విగ్రహ ప్రతిస్ట, బొడ్రాయి, ధ్వజస్థంభం మహోత్సవానికి

### హాజరై మాజీ ఎమ్మెల్యే

*కూసుమంచి, మే 1 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలం చౌటపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ, బొడ్రాయి, ధ్వజస్తంభం ఏర్పాటు మహోత్సవ కార్యక్రమానికి శుక్రవారం పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి, గ్రామంలోని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని భగవంతున్ని కోరినట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఆలయం నిర్మాణానికి సహకరించిన కందాళను మర్యాదపూర్వకంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో రేషన్ మాఫియా డాన్ హవా.!

**విచ్చలవిడిగా అక్రమ రేషన్ బియ్యం రవాణా**

**తనకే ఇవ్వాలంటూ కొందరు డీలర్లకు డాన్ బెదిరింపులు**

**చెప్పినట్లు వినకపోతే కొందరిపై దాడులకు సైతం వెనకాడని వైనం**

**రేషన్ బియ్యం మాటున గంజాయి రవాణా జరుగుతున్నట్లు అనుమానాలు.?**

**అండదండలు అందిస్తున్నది ఎవరు.?**

**పదుల సంఖ్యలో కేసులు ఉన్నా పిడి యాక్ట్ నమోదు చేయరా.?**




ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా కేంద్రంలో రేషన్ మాఫియా డాన్ ల అవతారం ఎత్తిన కొందరు అక్రమార్కులు హవా కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం ఇప్పుడు జిల్లాలో నీరుగారిపోయింది. రేషన్ బియ్యం అక్రమ రవాణా కు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులతో పాటు ప్రత్యేక విభాగాలను రంగంలోకి దింపినా అడపాదడపా వాహనాలను పట్టుకుని నామమాత్రం కేసులు నమోదు చేసి వెంటనే విడుదల చేస్తున్నట్లు జిల్లాలో బలంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎండల తీవ్రత దృష్ట్యా ఏప్రిల్,మే, జూన్ రేషన్ ఒకేసారి డీలర్లు లబ్ధిదారులకు పంపిణీ చేయడంతో ఇక వారి పంట పండింది. డీలర్లు ఇతర వ్యక్తుల నుంచి కొనుగోలు చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు అడ్డుకట్ట వేయాల్సిన సంబంధిత అధికారులు మాత్రం మీనమేషాలు లెక్కిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మం నగర శివారు ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ప్రస్తుతం రేషన్ మాఫియాలో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం అందుతుంది. ఖమ్మం చింతకాని ముదిగొండ రఘునాధపాలెం తదితర ప్రాంతాల్లో ఇప్పటికే అతనిపై పలు కేసులు నమోదై ఉన్నాయి. భారీగా డంపు నిల్వలు చేసి లారీలతో తోలకాలు జరిపితే అనుమానం వస్తుందని, అధికారులకు మామూళ్లు ముట్టజెప్పాలని బొలెరోలు కార్లలో రేషన్ బియ్యం బస్తాలను నింపుకొని ప్రతిరోజు ఖమ్మం టు ఇల్లందు భారీగా రేషన్ బియ్యం బస్తాలను రవాణా చేస్తున్నట్లు తెలుస్తోంది. పుష్ప సినిమాలో..ఎర్రచందనం స్మగ్లింగ్ లో పుష్ప ఎలా చెక్ పోస్టులు దాటిస్తాడో.. ఖమ్మంలో కూడా రేషన్ బియ్యం అక్రమ రవాణాలో మరో పుష్పగా అవతారం ఓ కంత్రి గాడు.

### రేషన్ బియ్యం మాటున గంజాయి అక్రమ రవాణా.?

అక్రమ సంపాదనకు తరలించిన కొందరు కేటుగాళ్లు జిల్లాలో నిషేధిత రేషన్ గుట్కా గంజాయి అక్రమ రవాణాలలో ఆరితేరినట్లు తెలుస్తోంది. మీరు చేసేది కేవలం రేషన్ బియ్యం అక్రమ రవాణా నే అనుకునేటట్లు పైకి కనబడుతున్నా.. నిషేధిత వస్తువులు సైతం గుట్టు చప్పుడు కాకుండా అక్రమ రవాణాలు సాగిస్తున్నట్లు వీరి వ్యవహారం తెలిసిన కొందరు వ్యక్తులు సదరు విషయాలుచర్చించుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా సాగిస్తున్న కొందరు వ్యాపారులు రేషన్ మాఫియా లోని కొందరు వ్యక్తులను కలుపుకొని గుట్టు చప్పుడు కాకుండా రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

### బెదిరింపులు, దాడులకు తెగబడుతున్న రేషన్ మాఫియా

రేషన్ బియ్యం అక్రమ రవాణా లో ఆరి తేరిన నగర శివారు ధంసలాపురం ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి, ముదిగొండ ప్రాంతానికి చెందిన అతని సోదరుడు కొందరు డీలర్లను, అధికారులను సైతం బెదిరింపులకు పాల్పడుతూ తమ దారికి తెచ్చుకుంటున్నారని, తమ మాట వినని వారి పై దాడులకు సైతం తెగబడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లో కేసులు నమోదైనా వీరి వ్యాపారానికి అడ్డుకట్ట వేయకపోవడం..? సదరు వ్యక్తులకు అన్నదండదులు అందిస్తున్నది ఎవరనే చర్చ సాగుతోంది. ఇప్పటికైనా జిల్లా పోలీస్ బాస్ దృష్టి సారిస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు కనబడుతున్నాయి.

# పోరాటాలకు స్ఫూర్తి మేడే

**మోడీ కార్మిక వ్యతిరేకి**

**హింసతో సిద్దాంతాన్ని చంపలేరు**

**సిపిఐ నేత డాక్టర్ కె.నారాయణ**

**ఖమ్మంలో సిపిఐ మేడే ప్రదర్శన**




ఖమ్మం గాంధీచౌక్,ప్రభాతవార్త

ప్రపంచ వ్యాప్తంగా అనేక పోరాటాలకు మేడే స్ఫూర్తిగా నిలిచిందని ఆ స్ఫూర్తి అనేక విజయాలకు నాంది పలికిందని సిపిఐ జాతీయ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు డాక్టర్ కె. నారాయణ తెలిపారు. అనేక దశాబ్దాల పాటు వీరోచిత పోరాటాలతో సాధించుకున్న హక్కులు ఇప్పుడు హరించబడుతున్నాయని ఆయన ఆరోపించారు. 141వ మేడేను పురస్కరించుకుని శుక్రవారం సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నెహ్రూ నగర్ లోని పాత సిపిఐ కార్యాలయం నుండి పెవిలియన్ మైదానం వరకు ప్రదర్శన నిర్వహించారు. వైరారోడ్డు, పాత బస్టాండ్ మీదుగా ప్రదర్శన పెవిలియన్ మైదానంకు చేరుకుంది. సిపిఐ జిల్లా కాద్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో నారాయణ మాట్లాడుతూ శ్రమ దోపిడీ పెరుగుతుందని కార్పొరేట్ వర్గాలకు అనుగుణంగా కార్మిక చట్టాలను సవరించడంతో ఈ పరిస్థితి దాపురించిందన్నారు. ఎనిమిది గంటల స్థానే 12 గంటల పని విధానానికి మోడీ సర్కార్ రాజ ముద్ర వేయడం శోచనీయమన్నారు. 141 ఏళ్ల క్రితం పని గంటల తగ్గింపు కోసమే పోరాడి అనేక మంది అశువులు బాశారని ఇప్పుడు కూడా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా మరో చారిత్రిక పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని నారాయణ పిలుపునిచ్చారు. ప్రత్యర్థి పార్టీలను లక్ష్యంగా పనిచేస్తున్న మోడీకి పాలనపై పట్టు లేదని అసలు పాలనే లేదని అంతా కార్పొరేట్ సేవ మాత్రమేనని ఎద్దేవా చేశారు. కోట్లాది రూపాయలు బ్యాంకులకు ఎగవేసి విదేశాలలో కులుకుతున్న వారిని వదిలేసి నష్టాల పేరుతో బ్యాంకులను విలీనం చేస్తున్నారని నారాయణ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 10 కోట్ల మంది కోసం చేసిన ఖర్చుకు నాలుగు రేట్లు, 40 మంది దొంగలు బ్యాంకులకు ఎగవేశారని దీనిపై మోడీ స్పందించరన్నారు. మావోయిస్టుల ఏరివేత కార్యక్రమం కేవలం అటవీ ఖనిజ సంపదను కొందరికి కట్టబెట్టేందుకు మాత్రమే జరిగిందన్నారు. కటాఫ్ డేట్స్, హింస వ్యక్తులను సంహరించగలవు కానీ సిద్ధాంతాన్ని చంపలేవని నారాయణ తెలిపారు. ఈ సభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మోలానా లు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్ కె జానిమియా, మహ్మద్ సలాం, అజ్మీర రామ్మూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహా రావు, ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, సిపిఐ నాయకులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మిడికంటి వెంకటరెడ్డి, సీతామహాలక్ష్మి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ, యానాలి సాంబశివరెడ్డి, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు నాన బాల రామకృష్ణ. ఇటికాల రామకృష్ణ, ప్రజా సంఘాల నాయకులు తాటి నిర్మల, జాకీర్, సైదా, వరదా నర్సింహారావు పాల్గొన్నారు.

### సిపిఐ కార్యాలయంలో

141వ మేడేను పురస్కరించుకుని ఖమ్మం బైపాస్ రోడ్డులోని సిపిఐ కార్యాలయంలో పార్టీ పతాకాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఎగురవేశారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వర్లు, తాటి నిర్మల, పి. మోహన్రావు, పోటు పూర్ణచందర్రావు, ఆఫీస్ సెక్రటరీ కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# మే 4 నుంచి వ్యవసాయ ప్రత్యేక కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి**

**మే 2న నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతం చేయాలి**

**మంత్రులు తుమ్మల, ఉత్తమ్, సిఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు**

ఖమ్మం, మే 1, ప్రభాతవార్త




ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 4 నుంచి వ్యవసాయ ప్రత్యేక కార్యక్రమాలు సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణా రావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..ఈ సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు జరుగుతుందని, రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపులు 48 గంటల్లో జరిగేలా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ..మే 4 నుంచి నిర్వహించే వ్యవసాయ ప్రత్యేక వారోత్సవాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని, మట్టి పరీక్షలు, ఎరువుల సమర్ధ వినియోగం, సహజ వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, మొక్కజొన్న కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, కనీస మద్దతు ధర చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మే 2న నియోజకవర్గ స్థాయి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో, అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించనున్నామని తెలిపారు.ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఇంటి కల నెరవేరిన వేళ

## ముత్యాల గూడెంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం

## గ్రామ సర్పంచ్ సొసైటీ డైరెక్టర్

కారేపల్లి మే 1 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం తోనేపేదల సొంతింటి కల నెరవేరుతున్నదని, లబ్ధిదారుడు తాను నివసిస్తున్న ఇంటి స్థలంలోని ఇంటి నిర్మాణం పూర్తిచేసుకుని పండుగ వాతావరణంలో గృహప్రవేశాలు నిర్వహిస్తున్నారని కొమ్ముగూడెం గ్రామ సర్పంచ్ కల్తి భద్రం మాజీ సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్ అన్నారు. సింగరేణి మండలం కొమ్ముగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల ముత్యాల గూడెం గ్రామానికి చెందిన రేసు సుజాత నూతన ఇంటి గృహప్రవేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వారు మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ హయాంలోనే వందల మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని అన్నారు. కొమ్ముగూడెం గ్రామపంచాయతీ పరిధిలో 10 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు..ఈ క్రమంలో ముత్యాలగూడెం గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు వితంతువు రేసు సుజాతకు ఇల్లు మంజూరు కాగా.ప్రభుత్వం అందజేసిన 5 లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని అందరికంటే ముందుగానే గృహప్రవేశం చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు..ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, విడతలవారీగా మంజూరైన ప్రభుత్వ సహాయంతో సొంత ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవడం పలువురికి ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గుగులోత్ లోకేశ్వరి, ఉపసర్పంచ్ పూనెం రమ, బేతంపూడి సర్పంచ్ ఊకే సునీత సూర్యనారాయణ,వార్డు సభ్యులు ముక్తి శ్రీను,పూనెం వెంకటేశ్వర్లు,పెనక నగేష్,కడారి వెంకట్,కల్తీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు



# వివాహ వేడుకకు హాజరైన వైరా మాజీ ఎమ్మెల్యే

కారేపల్లి మే 1 ప్రభాతవార్త

సింగరేణి మండల పరిధిలోని అనంతారం తండా గ్రామానికి చెందిన



ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్ బాబాయి వాంకుడొత్ కిషన్ కాంతిల కుమార్తె వివాహానికి వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ శుక్రవారం హాజరై నూతన వధూవరులు కావేరి, వికాస్ ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో సుడా మాజీ డైరెక్టర్ కృష్ణ,ఏన్కూరు మండల మాజీ అధ్యక్షుడు బాణోత్ సురేష్, భూక్యా రామ్ కిషోర్ యువకులు సతీష్, అనిల్, సాయి, స్థానిక నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం

## ఇంటి యజమాని చిట్టెమ్మ

కారేపల్లి మే 1 ప్రభాతవార్త

వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతోనే ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకున్నామని ఇంటి యజమాని మేకల చిట్టెమ్మ దంపతులు అన్నారు. మండల పరిధిలోనిరేగుల గూడెం పంచాయతీలోని మందుల కాలనీలోనే మేకల చిట్టెమ్మ నాగేష్ ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ సర్పంచ్ ఈసం మోతి వీరస్వామి జిల్లా కాంగ్రెస్ నాయకులు దేవస్థానం మాజీ చైర్మన్ అడ్డ గోడ ఐలయ్య హాజరయ్యారు ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటి యజమాని మేకల చిట్టెమ్మ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇల్లు లేకుండా పట్టాలు కప్పుకొని ఎన్నో ఇబ్బందులు పడ్డామని వైరా నియోజకవర్గం శాసనసభ్యులు రామదాసు నాయక్ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఈ మందుల కాలనీ చూసి తప్పకుండా ఇద్దరమ్మా రాజ్యం వస్తే మీ అందరికీ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే గారికి అందరూ రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఐలయ్య సర్పంచ్ భద్రంలు మాట్లాడుతూ రేగుల గూడెం పంచాయతీకి 20 ఇంద్ర మా ఇల్లు ఎమ్మెల్యే మంజూరు చేశారన్నారు .మిగతా ఇల్లు కూడా త్వరలోనే ఎమ్మెల్యే ప్రారంభిస్తారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల సత్యనారాయణ గ్రామ పెద్దలు ఈసం ఐలయ్య పిట్టల వెంకటేశ్వర్లు మేకల గోపాల్ మేకల హరీష్ సాయిని తిరుపతిరావు మూడు అనిల్ ఆవుల సాగర్ రెడ్డి బోయిన రామకోటి పిట్టల మధు ర వెంకటేశ్వర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# మండలంలో మాస్ లైన్ ఆధ్వర్యంలో మేడే వేడుకలు

కారేపల్లి మే1 ప్రభాతవార్త

మేడే ప్రపంచ కార్మికుల దినోత్సవంనీ సిపిఐ ్ధ మాస్ లైన్ ఆధ్వర్యంలో టేకులగూడెం ,పంతులు నాయక్ తండ ఎస్సీ కాలనీ, తొడిదలగూడెం చిన్న మడంపల్లి గ్రామాలలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ శుక్రవారం మే డే జెండాను ఆవిష్కరించాడు ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం



అనేకమంది అమరులు నిండు ప్రాణాలను బలిదానాలు చేశారన్నారు. 139 సంవత్సరాల క్రితం మేడే అమరవీరులు కార్మికులు ఎనిమిది గంటల పది దినం కోసం అమెరికా నగరంలోనే చికాకో ప్రాంతంలో భూస్వాముల తూటాలకు కార్మికులు చనిపోయారని వారి రక్తంలో నుంచి పుట్టినదే ఈ ఎర్రజెండా అని చెప్పారు. ఎర్రజెండా నాయకత్వంలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు పాలకవర్గ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక పోరాటాలు వేలాది ఎకరాలు భూమికోసం పోరాడి లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టిందని పేర్కొన్నారు. ఈ ఎర్రజెండా నీడలో ప్రజలు కార్మికులు కర్షకులు, విద్యార్థులు మేధావులు బలమైన పోరాటాలు చేయాలని దోపిడీ వ్యవస్థ వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల నాయకులు బిక్కసాని భాస్కరరావు గుమ్మడి సరోజిని తెజవత్ రంగ్య కొలిచాలం శ్రీను గ్రామ కార్యదర్శి గోగేల రాము గ్రి మండల కార్యదర్శి జోగానాగేశ్వరరావు గుమ్మడి ఎర్రయ్య ముక్తి ప్రకాష్, బానోత్ మోహన్, కోడెం సీతారాములు రమేష్ ,ముక్తి రామారావు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నూతన దేవాలయ విగ్రహాల, ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొన్న కందాల

నేలకొండపల్లి మే1 ప్రభాతవార్త:

ఆచార్లగూడెం గ్రామం నందు శుక్రవారం నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ చంద్ర స్వామి, లక్ష్మణ, శ్రీ ఆంజనేయస్వామి వారి విగ్రహాల ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అంతకు ముందు మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన పలు వివాహ మహోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోనేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, డీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ్మ, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, అనగాని నరసింహారావు, షేక్. హుస్సేన్, లింగం యలమంద, కొండ కనకప్రసాద్, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, రేపాకుల సూరయ్య, యూత్ నాయకులు సోడిపొంగు ప్రశాంత్, పగిడికత్తుల సిద్దు,పగిడికత్తుల వినయ్, చింతమల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# కూసుమంచిలో ఘనంగా మేడే వేడుకలు..

కూసుమంచి, మే 1 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలకేంద్రంలో మేడే వేడుకలు కార్మికులు, నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్, గ్రామపంచాయతీ వర్కర్స్, రైతు కూలీ సంఘం నాయకులు, న్యూ డెమోక్రసీ నాయకులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ శివాలయం రూట్ లో ఏర్పాటు చేసిన గద్దె వద్ద కూసుమంచి సర్పంచ్ కొండ కృష్ణవేణి జెండా ఆవిష్కరించి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. కూసుమంచి సెంటర్లో ఏర్పాటు చేసిన ఐఎఫ్టీయూ న్యూడెమోక్రసీ జెండాలను కనకం గోపయ్య, బజ్జూరి వెంకటరామిరెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఐఎఫ్టియు ఖమ్మం జిల్లా నాయకులు గోపే రవి, బజ్జూరి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం అమెరికాలో కార్మికులు వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించి ఎనిమిది గంటల పని విధానాన్ని సాధించటం జరిగిందని తెలిపారు. ఇదే స్ఫూర్తితోనే కేంద్ర ప్రభుత్వం అనుసరించే కార్మిక, రైతు, ప్రజా, వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కే సురేష్, అఖిలభారత రైతుకూలీ సంఘం కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి వీరయ్య, ఐఎఫ్టియు మండల కార్యదర్శి లింగ, జిల్లా నాయకులు దాట్ల వీరస్వామి, నాయకులు ఎల్లయ్య, పీ వీరయ్య, జీ.బీక్సమ్, పోకల ఎంకన్న, పడిశాల మైసయ్య, బత్తుల రాంబాబు, చాపల రామయ్య, గురవయ్య, శ్రీను, కిరణ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




# గూడూరులో కదం తొక్కిన కార్మికులు

గూడూరు, మే 1, ప్రభాతవార్త

గూడూరులో వివిధ రంగాలకు చెందిన కార్మికుల ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పలు చోట్ల అరుణ పతాకాలు ఎగురవేసి మేడే నినాదాలు చేసారు. సిఐటియు ఆధ్వర్యంలో తాపీ వర్కర్ల సంఘం, అంగన్వాడీ ఉద్యోగుల సంఘం, పంచాయతి ఉద్యోగుల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి జెండాలను ఎగురవేయగా సిపిఎం, సిఐటియు నాయకులు సైదులు, శ్రీశైలం, మొహినొద్దీన్, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు. ఏఐసిసిటియు జిల్లా నాయకుడు ఈరెల్లి రాంచందర్ ఆధ్వర్యంలో గూడూరు, భూపతిపేట ప్రాంతాల్లో హమాలీ కార్మికులు మేడే వేడుకలు జరుపుకున్నారు. జెండాలు ఎగురవేసి నినాదాలు చేసారు. ఎంసిపిఐయు ఆధ్వర్యంలో పట్టణంలోని బస్టాండ్ సెంటర్, శివాల యం వీధి, చంద్రుగూడెం, ఏపూరు, మచ్చర్ల గ్రామా లలో పార్టీ జెండాలను ఎగురవేసి మేడే వేడుకలు నిర్వహించారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం.

## తిలకించి పులకించిన అశేష భక్త జనం.

**ఏన్కూరు,మే01, ప్రభాత వార్త :**

మండల పరిధిలోని గార్ల ఒడ్డు గ్రామంలో శ్రీ మహా విష్ణు దివ్యావతారంలలో ఒకటైన శ్రీ నరసింహావతార విశేషము తో వేంచేసి లక్షలాది భక్తజనుల మనోభీష్టములు నెరవేరుస్తూ భక్తుల నేత్ర నీరాజము అందుకుంటున్న శ్రీ లక్ష్మీ మ్నరసింహస్వామి వారి క ళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది.సౌభాగ్య ప్రదాయిని శ్రీ ఆదిలక్ష్మి మ్..శ్రీచెంచు లక్ష్మి మ్ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వామివారి అంతర్వేది ఆలయ ప్రాంగ ణంలో శుక్రవారం రాత్రి గం:9:1 8 నిమిషాలకు అశేష భక్తి సందోహం మధ్య దివ్యపరిణయోత్సవం వైభవంగా జరిగింది.మూడు గంటలకు పైగా వి వాహ మహోత్సవ క్రతువును అర్చకులు నిర్వహించగా అశేష భక్తజనం తిలకించి పులకించారు.29వ తేదీ నుండి జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా..మూడవరోజు స్వామివారి కళ్యాణ తంతును అర్చకులు నిర్వహించారు. ఉదయం గం: 6:00 లకు సుప్రభాత సేవతో ప్రారంభించారు..నిత్య ఆరాధన..సేవా కాలం..బాలభోగం..తీర్థ ప్రసాద గోష్టి..పారా యణలు..యాగశాల ఆరాధనలు..నిత్య హోమం..పూర్ణాహుతి.. బలిహరణం..నివేదన..తీర్థ ప్రసాద వి తరణ..శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం..యాగశాల ఆరాధనలు..పూర్ణాహుతి. .బలిహరణం.. కార్యక్రమంల తో పాటు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం నాలుగు గంటలకు దేవతాహానం..రాత్రి 6:0 0 గంటలకు ఆలయం నుంచి స్వామివారి ఉత్సవమూర్తులను పూలతో అందంగా అలంకరించి స్వామి వారికి ఎదు ర్కోలు కార్యక్రమం నిర్వహించారు.స్వామివారి ప్రత్యేక కళ్యాణ వేదికను వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరిం చారు.స్వామివారిని కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చి వేదికపై ప్రతిష్టింపజేశారు.పరిణయ మహోత్సవంలో ఒక్కో ఘటాన్ని శాస్త్రోక్తంగా అర్చకులు జరిపించారు.గణపతి పూజ..విశ్వకేశన పూజ..భగవత్ పుణ్యాహచనం..లగ్నాష్టక శ్లోకాల ప్రాధాన్యము భక్తులకు వివరిస్తూ..అర్చకులు పఠించారు.ఉత్సవ విగ్రహాలతో కళ్యాణాన్ని ప్రారంభించారు. మామిడి తోరణాల మధ్య..మంగళ వాయిద్యాలు..మేళ తాళాలు..కర్పూర కాంతుల నడుమ..వేదపండితుల మంత్రోచ్ఛరణములు..స్వామివారి నామస్మరణాల మధ్య స్వామి వారి కళ్యాణం కనువిందుగా జరిగింది.ఆద్యంతం అ ద్వితీయంగా సాగిన ప్రతిఘటం భక్త జనులను పరమానంద భరితులని చేసింది.స్వాతి నక్షత్ర యుక్త ధనుర్లగ్న పుష్కరాంశంన శుభ ముహూర్తాన రాత్రి గం :9:18 నిమిషములకు జీలకర్ర..బెల్లం క్రతువు మంగళకరంగా జరిపించా రు.అనంతరం స్వామి వారి..అమ్మ వారి ఉత్సవ మూర్తులకు కన్యాదానం..కంకణ ధారణ..పాణి గ్రహణం..చేసిన అనంతరం మాంగల్యధారణ..మంగళకరంగా రమణీయంగా మహోన్నతముగా జరిపించారు.స్వామివారి తలంబ్రా ల ఘటం కనుల పండుగ సాగింది.ఆ కమనీయ దృశ్యాన్ని తనివి తీర చూసిన ప్రతి హృదయం అంతులేని ఆనంద ముతో మురిసింది.స్వర్ణాభరణాలతో దేదీప్యమానంగా శోబిల్లు తున్న ఉత్సాహమూర్తులను వేదిక వద్ద కొలువు దీ ర్చినది మొదలు జరిగిన ప్రతి ఘటం పరమార్ధంతో నిండి మనోహరంగా అలరించినది.భక్తులు దర్శించుకొని తరిం చారు.ప్రతి ఏటా ఆనవాయితీగా జరిగే ఈకళ్యాణానికి ఆలయ నిర్వహకులు భక్తులకు అవసరమైన ఏర్పాటు చేశా రు.ఈకళ్యాణ మహోత్సవానికి మండలంలోని చుట్టు పక్కల గ్రామాల ప్రజలు వచ్చి ఈ కళ్యాణం తిలకించేందుకు తండోప తండలుగా తరలివచ్చారు.స్వామి వారి దేవాలయా న్ని విద్యుత్తు అలంకరణలతో అలంకరించారు.ఈ కా ర్యక్రమంలో ఆలయ ధర్మకర్త మద్దికుంట నరసింహారావు,గార్ల ఒడ్డు దేవాలయము ఈవో సోమరాజు వెంకట దుర్గా ప్రసాద్,గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్యా నర్సి,సొసైటీ మాజీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,వ్యవసాయమార్కె ట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్యాలాలు నాయక్,దాత (హైదరాబాద్)జాలాది దొరబాబు,ఆలయ ప్రధాన అర్చకులు బీటుకూరి నాగరాజాచార్యులు,వేణుగోపాలచార్యు లు,గ్రామస్తులు, భక్తులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.





## కార్మికుల హక్కులను పరిరక్షించాలి

## అమరవీరులకు నివాళులర్పించిన మల్లి బాబు యాదవ్, ధనియాకుల

**కామేపల్లి, మే 1 ప్రభాతవార్త:**

ప్రభుత్వ కార్యాలయాల లోనే కాకుండా ప్రైవేటు రంగాలలో పనిచేసే కార్మికులందరి హక్కులను పరిరక్షి ంచాలని కామేపల్లి మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మేడే వేడుకలు గ్రానైట్, షెల్ఫ్ ల తయారీ, పెయింటింగ్, సుతారి, ఉపాధి హామీ కార్మికుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్,మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు తో కూడి మే డే జెండా ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ 140 సంవత్సరాల క్రితం ఇదే రోజున అంటే 1886 మే 1న అమెరికాలోని చికాగో నగరంలో కార్మికుల హక్కుల కోసం, న్యాయమైన వేతనాల కోసం, రోజుకు 8 పని గంటలు మాత్రమే ఉండాలని హే మార్కెట్లో జరిగిన శాంతియుత నిరసన కార్యక్రమంలో పెట్టుబడిదారులు జరిపిన కాల్పులు, ఉరిశిక్షల రక్తపాతంలో ఎందరో కార్మికులు అమరవీరులయ్యారని, ఈ ఉద్యమ ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా కార్మికులు హక్కుల ను కొంతమేరకు సాధించుకోవడం జరిగిందని, చారిత్రక ఘట్టం జరిగిన ఈ రోజున మేడే జరుపుకోవడం కార్మికుల ఆనవాయితీగా వస్తుందని, ఈ సందర్భంగా కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.కార్మికుల కష్టాన్ని గుర్తించడం, వారి సమస్యలపై





అవగాహన కల్పించడం మే డే ముఖ్య ఉద్దేశమని, కానీ నేటికీ ప్రైవేట్ రంగాలైన ప్రైవేట్ విద్యాసంస్థలు, ప్రైవేట్ ఆస్పత్రులు, ప్రైవేటు వస్త్ర దుకాణాలు, లాంటి తదితర ప్రైవేట్ సంస్థలలో పని చేసే కార్మికులకు శ్రమకు తగిన వేతనం రావడంలేదని, కార్పొరేట్ సంస్థలలో, పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రమదోపిడి జరుగుతున్నప్పటికీ, కార్మికుల హక్కులు పరిరక్షి ంచాల్సి న లేబర్ అధికారులు చూసి చూడనట్లుగా ఉండడం దురదృష్టకరమని, ఇకనైనా ప్రభుత్వాలు కార్మికుల సమస్యలపై దృష్టి కేంద్రీకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బానోత్ శ్రీను,భూక్యా రవి, ధరావత్ ఉపేందర్, భానోత్ నందా, గుగులోతు బావ్ సింగ్, ధరావత్ రాము, గుగులోతు నగేష్, ధరావత్ శివాజీ, భానోత్ మున్నా, బానోత్ రమేష్,ధారావత్ నాగేశ్వరరావు, భూక్య నాగేంద్రబాబు,నాగరాజు, శ్రీను, ఉపేందర్ శంకర్, సాయి,వీరన్న, మాధవ,సతీష్, అనిల్ పాల్గొన్నారు.

## శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడండి..

**కొణిజర్ల మే 01ప్రభాత వార్త :**

శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పీడిత ప్రజలు పోరాడాలని సీపీఐ (ఎంఎల్ న్యూ డెమోక్రసీ) సబ్ డివిజన్ కార్యదర్శి షేక్ ఖాసీం పిలుపు నిచ్చారు. శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను



మండలంలో వివిధ గ్రామాల ఘనంగా నిర్వహించారు. గుబ్బగుర్తి ,తీగల బంజర,సాలె బంజర,క్రాంతి నగర్, రామ నర్సయ్య నగర్,అన్నవరం గ్రామాల్లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమ దోపిడీకి ఎంత రకంగా ఎనిమిది గంటల పని దినం కోసం చికాగో నగరంలో జరిగిన పోరాటంలో అనేకమంది కార్మికులు ప్రాణాలను కార్మికుల రక్తంతో తడిచిన ఎర్ర జెండా వ్యవస్థ మార్పు కోసం పని చేస్తుందన్నారు. సీపీఐ(ఎంఎల్ న్యూ డెమోక్రసీ) కార్మికుల హక్కులు సంక్షేమం కోసం పోరాడుతూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోద జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ ఆరెంపు నాగేశ్వరావు స్వప్న ఎన్డీ జిల్లా నాయకులు గిరి సబ్ డివిజన్ నాయకులు బంటు లచ్చన్న పఠాన్ ఖాసీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది

**మానకొండూరు సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు..**

**మానకొండూర్, ప్రభాతవార్త:**

కార్మికుల సంక్షేమ ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మానకొండూరు మండల సర్పంచుల పోరం అధ్యక్షుడు, వెల్ది గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని వెల్ది గ్రామంలో



మే డే( అంతర్జాతీయ కార్మిక దినోత్సవం) కార్యక్రమం సిఐటియు భవన కార్మిక జిల్లా కార్యదర్శి ఇల్లందుల రవీందర్ ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, గ్రామ ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్, దేవాలయ కమిటీ చైర్మన్ విశ్వనాథ చారి, బాపు రావు పాల్గొన్నారు. మే డే సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు చేతి గ్లౌజులను ఇల్లందుల రవి అందజేశారు. ముందుగా సిఐటియు గ్రామ శాఖ నూతన కమిటీ నియామకం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షుడిగా గడమల్ల సుమన్, కన్వీనర్ పోచంపల్లి సంపత్, ఉపాధ్యక్షుడు రుద్రవరం సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి పినమల్ల లక్ష్మ య్య, క్యాషియర్ చింతల ఓంకార్, సహాయ కార్యదర్శి పినమల్ల సుమన్ ను ఏకగ్రీవంగా నియమించినట్లు సిఐటియు జిల్లా భవన కార్మిక కార్యదర్శి ఇల్లందుల రవీందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి..

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మానకొండూరు మండల పరిధిలోని రంగపేట గ్రామానికి చెందిన ముదుగంటి మంజుల జీవన్ రెడ్డి కూతురు, గట్టు దిద్దనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పెంచాల వసంత రాజయ్య కూతురు వివాహ వేడుకలు కరీంనగర్లోని ఓ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగింది. మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మర్రి రాజిరెడ్డి, నాగిరెడ్డి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.